నేటిధాత్రి
నిష్పక్షపాత వార్తా వాహిని
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

Thuersday 6-6-2024 Pages : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 57 Rs 6.00






Scan QR to hear and read this news in our Netidhatri

# Chandrababu Rule Again In AndraPradesh


Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- People ousted jagan from power
- Cycle crossed the mark with good majority
- Fans of Pawan Kalyan turned the table for 'fan'.
- Finally Pawan achieved what he want
- Amaravathi regain its ray of light
- Moon again shines with full glare
- AP will flourish once again



HYDERBAD,NETIDHATHRI:

Telugudesam Supreme Chandrababu Naidu again created the history by regaining the power. It is proper to say that he became a leader who rewrites the history. He remains in the history as a leader who experienced up and downs in his political career. He has shown himself as leader of determination. In the political history of Andhra Pradesh he remain a leader who became Chief Minister for four times and worked as three times as opposition leader. He remained as a guide for future generations to show ideal path. He not only played key role in divided Andhra Pradesh but also in National Politics also. Once again he got the chance to play a key role in National Politics. During the tenure of Atabihari Vajpayee government as NDA convener everybody knows well the key role played by Chandrababu. At one stage political parties proposed him as Prime Minister of India which gently rejected by him saying, state welfare is key for him. Such a great leader is Chandrababu. Suppose if any leader present in his place, might have accepted that proposal but Chandrababu expressed his satisfaction only in serving the Telugu people. As NDA chairman he controlled even BJP also. After advent of Narendra Modi the importance of Chandrababu gradually diminished and finally he relinquished the NDA Chairman post. Still he never bothered about that and faced up and downs for the sake of Telugu People. He faced lot of antagonism from Y.S. Rajasekhar Reddy. Even after the division of united Andhra Pradesh Telugu people wanted his leadership. During 2019 elections when YSRCP requested the people to give it one chance, which made the people to convince to give it power. But Jagan failed to establish the confidence placed by the people on him. He mainly concentrated on harass Chandrababu and never hesitated to sent him to jail. This created flutter among Andhra people.

### 'Again I will enter Assemby as Chief Minister'

In 1989 when NTR in opposition leader, then Congress party used to harass him and has shown its fingers on every issuer if it relevant or irrelevant. Fed up with the Congress attitude NTR vowed not to enter into Assembly till become Chief Minister. He kept his vow and again entered into Assembly threshold as Chief Minister. The same experience repeated in the case of Chandrababu. As Chief Minister Jagan used to dishonour Chandrababu on every occasion which made him to take vow not to enter into Assembly till become CM. Then he went into the masses and Lokesh conducted Padayatra which received with great response from the people. Looking into the positive response from the people, Jagan immediately resort to sent Chandrababu into jail. Vallabhaneni Vamshi like leaders who made derogative comments against Chandrababu created angry among the people. Even the comments made by Ambati Rambabu on Chandrababu also made the people to rethink about their decision to give power to Jagan. Kodali Nani like leaders made comments those caused only for their downfall. After splitting of united Andhra Pradesh Chandrababu continued his relentless hard work to develop Amaravathi as State Capital. Unfortunately Jagan avoided Amaravathi and spoiled Polavaram Project.





With concentrating on vengeance politics Jagan totally neglected the development of Andhra Pradesh. At the same time Jagan bring forth the three capital cities theory greatly damaged the self respect of Andhra people. If Amravathi completed, the name and fame goes to Chandrababu. Thinking like this Jagan totally kept the Amaravathi issue in subconscious state. He stopped the development where it is essential. Announced Visakha as executive capital and Karnool as judiciary capital, tried to harm the existence of Amravathi.

### Great victory to Telugudesam

This type of victory is never seen in the history of Telugudesam even in the period of NTR. Now YSRCP even lost its opposition status. The same situation faced by Congress when it lost power in the wave of Telugudesam under NTR. Then Congress got only 26 seats. Now YSRCP lost its identity by felling into lower level that never expected. This credit goes to Chandrababu only. In previous elections when Telugudesam got only 23 Assembly and three parliament seats. Jagan wanted to send Telugudesam into behind the screen and tried his level best in this direction. Now Jagan has only fifty percent of those seats got by TDP in previous elections. Now Jagan has no representation in Loksabha. This is known as 'karma returns'. With the support of Janasena TDP created a wave like wildfire. Janasena elected in all seats that it contested. Really it is an achievement for Janasena. Pawan and his fans worked with united with great passion. 'Give us power. We will show how the development will be' is the slogan given by Pawan echoed in all directions of Andhra Pradesh. The call given by Pawan 'by by jagan' also received by people well. In 2014 BJP, Janasena and TDP contested the elections in united and won the majority. Later TDP distanced itself to Modi in the name of special status. Even Janasena also contested its own in 2019 elections. This made the Jagan to gain in those elections and facilitated him to attain power. Now these three parties get united and inflicted a severe blow on YSRCP. Jagan never expected such humiliation and remained into his house. Even KCR also has facing this same situation and confined to his house not willing to meet anybody. Jagan career totally dedicated to hate Chandrababu. This made the people to keep Jagan aside and said 'by by jagan'.



నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



గురువారం 05-06-2024 పేజీలు :10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 57 రూ॥ 6.00








చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


# టీడీపీ కమిట్మెంట్ బీఆర్ఎస్‌లో లేదు!

## చంద్రబాబు నాయకుడు...కేసీఆర్ ఉద్యమకారుడు.

- చంద్రబాబు వ్యాపారాలు చేసి సంపాదించాడు.
- కేసిఆర్ కమీషన్లతో ఆస్తులు కూడబెట్టుకున్నాడు.
- తెలంగాణ సొమ్ము దిగమింగాడు.
- తెలంగాణ ప్రజలను మోసం చేశాడు.
- కరంటు ఇచ్చినా అని కాకమ్మ కథలు చెప్పాడు.
- నీళ్లిచ్చినా అని చెప్పి నిలువునా దోచుకున్నాడు.
- చంద్రబాబు మీద అలాంటి ఆరోపణలు లేవు.
- 2019లో 23 సీట్లొచ్చినా ఎవరూ జారిపోలేదు.
- ఎన్ని ఇబ్బందులైనా ఆ పార్టీ నాయకులు పారిపోలేదు.
- కడదాక టిడిపి ఎదిరించి నిలిచింది.
- చెక్కు చెదరని యంత్రాంగం టిడిపిది.
- తెలంగాణలోనూ ఇప్పటికీ దాని ఆనవాలు వుంది.
- బీఆర్ఎస్‌లో ఎంత మందికి ఆ కమిట్మెంటు వుంది.
- పార్టీ కోసం పని చేసిన వాళ్లను కేసిఆర్ నిర్లక్ష్యం చేశాడు.
- అవకాశవాదులను చేరదీశాడు.
- అవసరం తీరగానే వాళ్లు వెళ్లిపోయారు.
- కేసీఆర్‌కు గుణపాఠం నేర్పారు.
- నాయకులనే కలవలేని కేసిఆర్.
- కార్యకర్తల ముఖం చూడని కేసిఆర్.
- రెండు సార్లు గెలిచే ఎగిరెగిరి పడ్డాడు.
- చంద్రబాబు నాలుగు సార్లు సిఎం అయ్యాడు.
- ప్రతి పక్ష నాయకుడు పాత్ర మూడు సార్లు పోషించాడు.
- ఇప్పటికీ జనం ఆయననే కోరుకున్నారు.
- అదీ జననేత అంటే...అదీ ప్రజాసేవ అంటే!
- జాతీయ రాజకీయాలలో అవకాశం వచ్చినా చంద్రబాబు నా తెలుగు ప్రజలు అన్నాడు.
- కేసీఆర్ తెలంగాణను గాలికొదిలేసి దేశ్‌కి నేత కావాలనుకున్నాడు.
- రెండు ఎన్నికలలో బొక్కబోర్లా పడ్డాడు.

హైదరాబాద్,నేటిధాత్రి:

చంద్రబాబు నాయుడు ఒక విజన్ లీడర్. విస్‌డమ్ లీడర్. విన్నింగ్ లీడర్. పీపుల్స్ లీడర్. క్యాడర్ లీడర్. అవును ఇన్ని రకాల డైమెన్షన్లు వుండడం వల్లనే ఆయన ఇంకా రాజకీయాల్లో వుండగలుతున్నారు. రాజకీయాలను ఏలగలుగుతున్నారు. ఎన్ని సార్లు గెలిచినా పొంగిలేదు. ఎన్ని సార్లు ఓడిపోయినా కుంగిపోలేదు. క్యాడర్‌ను కుంగనివ్వలేదు. ఆత్మవిశ్వాసం సడలనివ్వలేదు. ఆఖరుకు ఈ వయసులో కూడా జైలుకెళ్లినా ఎక్కడా ధైర్యం చెడలేదు. ఈ రాజకీయాలెందుకు అని పారిపోలేదు. ఎదిరించి నిలబడడమే ఆయనకు తెలుసు. ఎదుర్కొని సాదించడమే ఆయనకు తెలుసు. అందుకే దేశ రాజకీయాల్లో నాయకులు ఎంతో మంది తెరమరుగౌతున్నా, ఆయన నిలబడ్డాడు. పాలనలో తనదైన ముద్ర వేస్తూ వున్నారు. విజయాలను దాసోహం చేసుకుంటూ వస్తున్నారు. వరసుగా రెండుసార్లు ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో పనిచేశారు. విజన్ 2020తో అద్భుతమైన పాలనచేశారు. ఆయన పాలకుడిగా కన్నా, సిఈవోగా ఇతర పార్టీలు వర్ణించినా ఆయన లెక్క చేయలేదు. రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టేందుకు మేనేజ్ మెంటును అనుసరించారు. అందుకే ఉమ్మడి రాష్ట్రంలో వున్నప్పుడు హైదరాబాద్ పెరిగింది. హైదరాబాద్‌కు ఒక గుర్తింపు వచ్చింది. అంతకు ముందుకు వున్న గుర్తింపు వేరు. అది చారిత్రక నేపథ్యం. చంద్రబాబు మూలంగా అభివృ ద్ధి నేపథ్యాన్ని అందుకున్నది. హైదరాబాద్ నలు మూలలా పెరిగింది. సైబర్ సిటీగా వెలుగొందుతోంది. ఐటి పరిశ్రమకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. అందుకు చంద్రబాబు చేసిన కృషి అంతా ఇంతా కాదు. అయితే అదే దశలో ఆయన ఓసారి నోరు జారి, నాటి యువతను విద్యా రంగం వైపు దృష్టి మళ్లించేందుకు చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రత్యర్థులకు ఉపయోగపడ్డాయి. ఉమ్మడి రాష్ట్ర రాజకీయాలు మారేందుకు దోహదపడ్డాయి. అయినా ఆయన వెనుకంజ వేయలేదు. యువత భవిష్యత్తు కోసం మాత్రమే ఆలోచించారు. అందుకే ఇప్పుడు అమెరికాలో ఎక్కడ చూసినా తెలుగువారు వుండడానికి, ఐటి రంగాన్ని ఏలడానికి కారణం చంద్రబాబు అని గొప్పగా చెబుతారు. గర్వంగా చంద్రబాబును పొగుడుతుంటారు. ఆ తర్వాత వైఎస్ వచ్చినా, తెలంగాణ విడిపోయినా ఐటి రంగాన్ని కొనసాగింపులో దూకుడు కనిపించలేదు. చంద్రబాబు కాలంలోనే ఐటి గొప్పగా విలసిల్లింది. ఐటికి పునాదులు పడింది. అమెరికా అధ్యక్షులు కూడా రావడం అంటే సామాన్యమైన విషయం కాదు. అలా ఆయన అటు రాజకీయాన్ని ఇటు పాలనలో సంస్కరణలు ఏక కాలంలో తెచ్చి ఎంత మంది యువత భవిష్యత్తుకు మార్గాలువేశారు. ఐటి నిపుణులంతా నిరంతరం చంద్రబాబును కొనియాడుతుంటారు.



### చంద్రబాబు అంటే ఒక కమిట్ మెంటు.

నిత్యం ప్రజలతో వుంటారు. ప్రజల్లో వుంటారు. ప్రజల కోణంలో ఆలోచిస్తారు. ప్రజలకు ఏం కావాలో తెలుసుకుంటుంటారు. నేరుగా వారితో ఇంటరాక్ట్ అవుతుంటారు. ముఖ్యంగా యువత ఆలోచనలు ఎప్పటికిప్పుడు తెలుసుకుంటుంటారు. వారి ఆలోచనతకు అనుగుణంగా తన కార్యాచరణ చేపడుతుంటారు. ఇదీ ఒక విజన్ వున్న నాయకుడు లక్షణం. ఇది సరిగ్గా కేసిఆర్‌కు ఆపాదిస్తే ఒక్కటంటే ఒక్కటి కూడా సరిపోదు. తెలంగాణ ఉద్యమం...తప్ప చెప్పుకోవడానికి మరేమీ లేదు. నీళ్లు, నిధులు, నియమకాలు అనే ట్యాగ్ లైన్‌తో పోరాటం చేసినా, పదేళ్ల కాలం నీళ్ల గురించే తప్ప, నియామకాల గురించి ఆలోచించలేదు. యువత గురించి అసలే పట్టించుకోలేదు. ప్రజల్లోకి రాలేదు. ప్రజలతో ఆలోచనలు పంచుకోలేదు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో తెలుసుకోలేదు. ఆఖరుకు నాయకులకే అప్పాయింటు మెంట్లు ఇవ్వలేదు. ఇన్వెస్టర్లను కలవలేదు. వారితో మాట్లాడిన సందర్భాలు లేవు. కాని ఆరు నెలలకోసారి వచ్చి కోతలు కోయడం మాత్రం తెలుసు. అసలు యువత భవిష్యత్తేమిటి? ఈ తరం ఆశయాలేమిటి? అన్నదానిపై పదేళ్ల కాలంలో ఆయన చేసింది లేదు. చెప్పింది లేదు. పిట్ట కథలు, కట్టు కథలు, పద్యాలు..పాటలు తప్ప ఆయన చెప్పగలిందేమీ లేదు. కాని చంద్రబాబు వేరు. నిజంగా దేశ రాజకీయాల్లో ఇతర నాయకులకు, చంద్రబాబుకు వున్న ప్రత్యేకత మరెవ్వరికీ లేదు. అందుకే ఆయన విజన్ చంద్రబాబు అంటారు. ఉమ్మడి రాష్ట్రంలో వున్నప్పుడు హైదరాబాద్ ను గొప్పగా తీర్చిదిద్దాడు. విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు కొత్త సొగసులు అద్దే ప్రయత్నం గొప్పగా చేశాడు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం అనేక అవస్థలు పడ్డాడు. రాజధాని తీర్దిదిద్దడం కోసం అహర్నిషలు కృషి చేశాడు. ఏపికి పెట్టుబడుల కోసం దేశ దేశాలు తిరిగాడు. అమరావతిని నిలబెట్టే ప్రయత్నం చేశాడు. కాని తర్వాత వచ్చిన జగన్ దాన్ని నిర్వీర్యం చేశాడు. కాని ఇప్పుడు చంద్రబాబు ఈ అవకాశాన్ని వదులుకోరు. అమరాతిని సుందర నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు గొప్పగా చేస్తారని చెప్పడంలో సందేహం లేదు. అంతే కాదు ఆయన ఇప్పుడు కేంద్రంలో కీలకపాత్ర పోషించే అ వకాశం కూడా వుంది. గతంలో ఎన్డీయేలో కీలకభూమిక పోసించి హైదరాబాద్ కోసం విపరీతంగా కృషి చేశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కోసం ఎంతో చేసేందుకు సిద్దమౌతున్నారు. ఆయనకు తెలుగు నేల అంటే ఇష్టం. తెలుగునేల అభివృ ద్ధి ఇష్టం. 1998 తర్వాత ఆయనకు దేశ రాజకీయాలను ఏలే అవకాశం వచ్చింది. ప్రధాని అయ్యే అవకాశం కూడా వచ్చింది. కాని ఆయన ఒకటే చెప్పారు. నా తెలుగు నేల అభివృద్దే నాకు ముఖ్యమన్నారు. తెలుగు ప్రజల శ్రేయస్తే ప్రధమ కర్తవ్యమన్నారు. అలా ఆయన తెలుగు ప్రజల కోసం ప్రదాని అవకాశం వచ్చినా వద్దనుకున్నారు. ఇప్పుడు మళ్లీ కేంద్రంలో చక్రం తిప్పే అవకాశం వచ్చింది.. దానిని ఆయన జారవిడుకోరు. పరిస్థితులను బట్టి ఏపికి ప్రత్యేక హెూదా సాధించే అవకాశం వదలుకోరు. వెనుకబడిన జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీ కోరుతారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకుంటారు. పోలవరం పూర్తి చేసేందుకు వడివడిగా అడుగులు వేస్తారు. ఇలా అనేక సవాళ్లు ఆయన ముందు పెట్టుకున్నారు.

### పార్టీని ఎంత గొప్పగా తీర్చిదిద్దుకున్నాడు.

పార్టీ కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటాడు. ఎందుకంటే ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్లపాటు అదికారం లేకపోయినా పార్టీని కాపాడుకున్నగొప్ప నాయకుడు చంద్రబాబు. ఆ వయసులో కూడా పార్టీ కోసం పాదయాత్ర చేశారు. బస్సు యాత్ర చేశారు. ఇలా ఎప్పుడూ ప్రజల్లో వుంటారు. గత 2019 ఎన్నికల్లో ఏపిలో కేవలం 23 సీట్లు మాత్రమే వచ్చాయి. అయినా ఆయన రాజకీయాలకు దూరం కాలేదు. క్యాడర్ చెల్లాచెదురౌతుందని అందరూ అనుకున్నారు. కాని తెలుగుదేశం శ్రేణులు అంటే వారికి వుండే అంకితభావం మరేపార్టీకి లేదనే చెప్పాలి. నాయకుడి అండ వుంటే ఏ పార్టీ అయినా ఎంత కాలమైనా మనుగడలో వుంటుంది. 2019 ఫలితాల తర్వాత అందరూ చంద్రబాబు పని అయిపోయిందనే అన్నారు. కాని పడిలేచిన కెరటంలా ఆయన పార్టీకి పూర్వ వైభవం తెచ్చారు. అటు లోకేష్‌తో పాదయాత్ర చేయించారు. ఆయన జిల్లాలన్నీ తిరిగారు. ప్రజలను చైతన్యం చేశారు. రాజధాని లేని రాష్ట్రం వల్ల ఎంతో నష్టం జరగుతుందని ప్రజలను తట్టిలేపారు. తన రాజకీయమే కాదు, ఏపి భవిష్యత్తును ప్రజల ముందు వుంచారు. దాంతో ప్రజలు కూడా బాగా ఆలోచించారు. పైగా చంద్రబాబుపై గత ప్రభుత్వం సాగించిన కక్ష్య సాదింపు చర్యలతో పార్టీ కకావికలమౌతుందని అందరూ అనుకున్నారు. పార్టీ నాయకులంతా వైసిపికి క్యూ కడతారనుకున్నారు. ఎవరూ జగన్ వైపు వెళ్లలేదు. తెలుగుదేశం జెండా విడిచిపెట్టలేదు. అమెరికా నుంచి వచ్చి మరీ తెలుగుదేశం అభిమానులు ఏడాది కాలం పాటు అమరావతి ఉద్యమం చేశారంటే తెలుగుదేశం పార్టీ మీద ప్రజలకు, అభిమానులకు వున్న నమ్మకం అంత గొప్పది. కాని బిఆర్ఎస్ అంటే తెలంగాణలో ఎంత మంది కార్యకర్తలకు అలాంటి విశ్వాసం వుంది? ముందుగా నాయకుడికే కార్యకర్తలను కలిసే తీరిక లేదు. నాయకులతో చర్చించే ఓపిక లేదు. ఇప్పటికీ తెలంగాణలో తెలుగుదేశం ఆనవాళ్లు ఎందుకున్నాయో కూడా కేసిఆర్ తెలుసుకోలేరు. తెలిసినా తన రాజకీయం తప్ప, నాయకుల కోసం ఏనాడు ఆలోచించడు. ఆయన కోసం పనిచేసిన నాయకులను ఏనాడు అందలమెక్కించలేదు. చంద్రబాబు వెంట ఆనాటి నుంచి ఈనాటి వరకు ఏ బంధుగణం లేదు. కాని కేసిఆర్ కోటరే బంధువులు...ఇంతకన్నా దౌర్భాగ్యం ఏమీ వుండదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిష్పక్షపాతమైన వార్తల నిలయం
నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY




గురువారం 05-06-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 57 రూ॥ 6.00

# ప్రజల తీర్పుతో సంతోషంగా ఉన్నాం





- అది ఉగాది పచ్చడి లాంటిదని భావిస్తున్నాం
- గతంలో 3 సీట్లు ఇచ్చిన ప్రజలు ఇప్పుడు 8చోట్ల గెలిపించారు
- గెలుపోటములకు పిసిసి చీఫ్‌గా బాధ్యత పూర్తిగా తనదే
- బిజెపికి బిఆర్‌ఎస్ పూర్తిగా అమ్ముడుపోయింది
- ఉమ్మడి ఎపి సమస్యలను చర్చలతో పరిష్కరించుకుంటాం
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్,నేటిధాత్రి:** ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని, ఇది తమకు ఉగాది పచ్చడి లాంటిదని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్మలెంట్ ఎన్నికల్లో తమ మీద విశ్వాసం ఉంచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు సంతోషాన్నిచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రతోనే కాంగ్రెస్‌కు మెరుగైన ఫలితాలు వచ్చాయని చెప్పారు. కాంగ్రెస్ ను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఖర్గే, సోనియా దిశానిర్ధేశంతో మంచి ఫలితాలు సాధించామని స్పష్టం చేశారు. వంద రోజుల పాలను ప్రజలు ఆదరించారన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మా ఓటింగ్ శాతం పెరిగిందని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పాలనను మెచ్చుకుని ప్రజలు ఓటేశారని వెల్లడించారు సీఎం రేవంత్ రెడ్డి. 2019లో మూడు ఎంపీ సీట్లు ఇస్తే

10 లో



10 లో

## విద్యా,వైద్యరంగాలను సంస్కరించాలి

- గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి
- సంకీర్ణ ప్రభుత్వం దీన్నొక బాధ్యతగా తీసుకోవాలి



## 17వ లోక్‌సభ రద్దు కోరిన ప్రధాని

రాష్ట్రపతికి రాజీనామా లేఖ సమర్పణ

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:** సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడ్డ తరుణంలో, కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు వీలుగా నరేంద్ర మోదీ బుధవారం

10 లో



## విధ్వంసానికి గురైన ఏపీని గాడిలో పెడతాం

- ఎంతటి త్యాగాలకైనా వెనకాడకుండా పనిచేస్తాం
- జగన్ ఐదేళ్ల పాలనను గతంలో ఎప్పుడూ చూడలే
- భావితరాల భవిష్యత్ కోసం ముందుకు సాగుతాం
- ఇంతటి చారిత్రక విజయం ప్రజలిచ్చిన వరం
- వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పోతాం
- పవన్ కళ్యాణ్ సంకల్ప బలంత బాగా కలసి వచ్చింది
- మీడియా సమావేశంలో చంద్రబాబు నాయుడు

**అమరావతి,నేటిధాత్రి:** విధ్వంసానికి గురైన ఎపిని గాడిన పెట్టి, పరిస్థితులను చక్కబెట్టడమే తమ ముందున్న ప్రధాన బాధ్యత అని టిడిపి

10 లో



## మరమ్మతు, గ్రౌటింగ్ పనులపరిశీలన

మేడిగడ్డలో సీఎస్ఎంఆర్ఎస్ నిపుణుల బృందం.. పలు శాంపిల్స్ సేకరణ

10 లో



## బిఆర్ఎస్ ఛాప్టర్ క్లోజ్

**హైదరాబాద్,నేటిధాత్రి:** బై బై బీఆర్ఎస్ అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. నాలుగు నెలలకే రెఫరెండం అని ప్రజల్లోకి వెళ్లి ఓటు శాతం పెంచుకున్నామన్నారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం గెలుచుకోవడం సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు ఆవేదనలో, బాధలో ఉన్నారన్నారు. కేసీఆర్ బస్సు ఎక్కి తిరిగినా డిపాజిట్లు కూడా రాలేదన్నారు. బీఆర్ఎస్ అధ్యాయం ముగిసిందని.. కేసీఆర్ తన పార్టీ క్లోజ్ చేసుకుంటే మంచిదన్నారు. ఈ రిజల్ట్‌తో మాలో ఆత్మ విశ్వాసం పెరిగిందన్నారు. ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా మా టీమ్ లీడర్ రేవంత్ నాయకత్వంలో క్లీన్ స్వీప్ చేస్తామన్నారు. 15 ఏళ్లు అధికారంలో తామే ఉంటామని కోమటిరెడ్డి వెల్లడించారు.

## ఎన్డీయే నేతగా మోడీ ఏకగ్రీవ ఎన్నిక

- మోడీ నాయకత్వంపై విశ్వాసం ప్రకటించిన నేతలు
- ఎన్డీఎ పక్ష నేతల మూకుమ్మడి మద్దతు
- రాష్ట్రపతిని కలసి లేఖ అందచేయనున్న నేతలు
- 8న ప్రధానిగా మోడీ మరోమారు ప్రమాణం



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:** ఎన్డీయే పక్షనేతగా నరేంద్రమోదీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు భాగస్వామ్య పార్టీల నేతలు తీర్మానించారు. దిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన సమావేశానికి తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, భాజపా జాతీయ

10 లో



## అల్లర్లు జరిగేలా రెచ్చగొట్టే ప్రయత్నం

బీఆర్ఎస్ భవన్ వద్ద రెచ్చగొట్టేలా ప్రవర్తన.. టీడీపీ నాయకులపై కేసు

**బంజారాహిల్స్,నేటిధాత్రి:** ఏపీలో ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి రెచ్చగొట్టేలా ప్రవర్తించిన టీడీపీ నాయకులపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదయింది. వివరాల్లోకి వెళ్తే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ విజయం సాధించిన సందర్భంగా కొంతమంది కార్యకర్తలు మంగళవారం సాయంత్రం బంజా రాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌వద్దకు కారులో వచ్చి రెచ్చగొట్టేలా ప్రవర్తించారు. టీడీపీ జెండాలను ప్రదర్శిస్తూ న్యూసెన్స్‌కు పాల్పడ్డారు.

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో అల్లర్లు జరిగేలా రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం ద్వారా శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేసిన మియాపూర్‌కు చెందిన టి.వెంకటకృష్ణారెడ్డి, జి.మహేష్ అనే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ భవన్ వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శివరాజ్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు నిందితులపై ఐపీసీ 188,153(ఏ)(బీ),185(ఏ) మోటార్ వెహికల్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## లోక్‌సభ విజేతల రికార్డుల మోత



- అత్యధికంగా మధ్యప్రదేశ్‌లో రాకిర్డు నమోదు
- పది లక్షల 8వేల 77 ఓట్ల మెజారిటీ సాధించిన లాల్వానీ

10 లో

## సీఎం రేవంత్ రాజీనామా చేయాలి

మోడీపై విశ్వాసంతోనే 8 సీట్లు గెలుపు: డికె అరుణ



**హైదరాబాద్,నేటిధాత్రి:** పార్లమెంట్ ఎన్నికలు తన పాలనకు రెఫరెండం అన్న సిఎం రేవంత్ రెడ్డి తక్షణం రాజీనామా చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఇకపోతే సిఎం సొంత జిల్లాలో ఓటమి చెందారని అనినారు. మోడీ నాయకత్వాన్ని ప్రజలు విశ్వసించి ఓటేశారని, అందుకే తామె 8 సీట్లు గెలిచామని అనినారు. కేంద్ర మంత్రి పదవి కోసం లాబీయింగ్ చేయడం లేదని.. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా పనిచేస్తానని ఎంపీ డీకే అరుణ అన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆమె చిట్‌చాట్ నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రెఫరెండమని చెప్పారు. 14 స్థానాల్లో విజయం సాధిస్తామన్నారు .. ఇప్పుడేమైందని ప్రశ్నించారు. ప్రధాని మోదీ రాజీనామా చేసి తప్పుకోవడం కాదని.. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి పాలైనందుకు సీఎం పదవి నుంచి రేవంత్ వైదొలగాలన్నారు. భారాస ఆత్మబలిదానం చేసుకుని భాజపాను గెలిపించిందని రేవంత్ తప్పుడు ప్రచారం చేశారు. మహబూబ్‌నగర్‌లో ఓడిపోతే అభివృద్ధి జరగదని చెప్పారు. అక్కడ ఆయనే అభ్యర్థిలా వ్యవహరించారు. కొందరు నేతలు కర్ణాటక నుంచి వచ్చి ఎన్నికల్లో డబ్బులు పంచారు. రాష్ట్రంలో భాజపాకు 10 సీట్లు వస్తాయని అంచనా వేశాం.. కానీ 8కి పరిమితం అయ్యాం. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి గ్రామం, ప్రతి ఇంటికీ మోదీ అభివృద్ధి నినాదం వెళ్లింది. భాజపాను అడ్డుకునేందుకు రిజర్వేషన్లు తీసేస్తారంటూ రేవంత్ తప్పుడు ప్రచారం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కేంద్రంతో ఇక్కడి ప్రభుత్వం స్నేహపూర్వకంగా వ్యవహరించాలని డీకే అరుణ అన్నారు.



## భాగ్యనగర వాసులకు అలర్ట్..

హైదరాబాద్‌లోని ఈ ప్రాంతాల్లో...

**హైదరాబాద్,నేటిధాత్రి:** గ్రేటర్ హైదరాబాద్?లో ఒక్కసారిగా వాతావరణం మారింది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపుతో కూడిన భారీ వర్షం కురుస్తోంది.. హైదరాబాద్ లో వాతావరణం ఒక్కసారిగా కూల్ గా మారింది. %వాదీ% నగర్, దిల్ సుఖ్ నగర్, చైతన్యపురి, కూకట్‌పల్లి, బాలానగర్, మూసాపేట్ పరిసర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వర్షంధాటికి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ఇప్పటికే వాతావరణ అధికారులు నైరుతి రుతపవనాలు తెలుగు రాష్ట్రాలల్లో విస్తరించడంతో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పిన విషయం తెలిసిందే. దీంతో గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. భారీ వర్షం నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ప్రజలను ఇప్పటికే అలర్ట్ చేసింది.



10 లో

## రిజర్వేషన్ల రద్దు ప్రచారంతో దెబ్బతీసిన కాంగ్రెస్

సమర్థంగా తిప్పికొట్టడంలో బీజేపీ వైఫల్యం

## పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనదే

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్,నేటిధాత్రి:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తన నివాస ఆవరణలో మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే విధిగా ప్రతి పౌరుడు మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. రాబోయే సమాజాన్ని కాపాడటంలో మనమంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.పిల్లలకు ప్రతి రోజు మొక్కలకు నీళ్లు పోసే విధంగా అలవాటు చేయాలన్నారు. పర్యావరణాన్ని రక్షిస్తేనే ఆ పర్యావ రణం మనల్ని రక్షిస్తుందన్నారు. పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా చెట్లు కొట్టవద్దని కోరారు. మొక్కలు నాటకపోవడంతో ప్లాస్టిక్ వాడకం పెరిగి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని హెచ్చరిం చారు.ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగి పోతుం దన్నారు. ప్రతి ఒక్కరూ ఈ రాష్టాన్ని పచ్చదనంతో నింపి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. కాలుష్యరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.



## బీజేపీని దెబ్బకొట్టిన యూపి

- సీట్లను కొల్లగొట్టిన ఇండియా కూటమి
- కొత్త భాగస్వాముల కోసం చూపు

10 లో

## హామీల అమలుకు ఒత్తిడి తెస్తూనే ఉంటా

మాజీ ఎంపీ మాలోత్ కవిత వెల్లడి



**మహబూబాబాద్,నేటిధాత్రి:** ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేదాకా ప్రభుత్వాలను ప్రశ్నిస్తామని మాజీ ఎంపీ మాలోతు కవిత అన్నారు. హామీలను అమలు చేయాలన ఇనిత్యం కోరేఉతూనే ఉ ంటామని అన్నారు.

బుధవారం మహబూబాబాద్ క్యాంప్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. పోరాటమన్నది కొత్తకాదు. గెలిస్తే పొంగిపోయేది లేదు, ఓడిపోతే కృంగిపోయేది లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలిచి పోరాడుతామన్నారు. నా ప్రయాణంలో నాతో కలిసి వచ్చిన అభిమానులకు, కార్యకర్తలకు కష్ట నష్టాల్లో అందుబాటులో ఉంటారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి శిరస్సువంచి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, రవీందర్ రావు, జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
06-06-2024 గురువారం

# ఓవర్ లోడ్‌తో వెళుతున్న ఇసుక లారీలు సీజ్



**మంగపేట, నేటిధాత్రి :**
ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురంలో సోమవారం రాత్రి ఓవర్ లోడ్‌తో వస్తున్న రెండు ఇసుక లారీలను సీజ్ చేసినట్లు మంగపేట ఎస్సై గోదారి రవికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కమలాపురంలో మంగపేట పోలీసులు వెహికిల్ చెకింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సాంబయ్యగూడెం నుంచి ఇసుక ఓవర్ లోడ్ లో తీసుకొని వస్తున్న రెండు ఇసుక లారీలను సీజ్ చేసి కేసు నమోదు చేశామని చెప్పారు.

# అరుణమ్మకు అభినందనల వెల్లువ



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబ్ నగర్ ఎంపీగా డీకే అరుణమ్మ విజయం సాధించిన సందర్బంగా.. హైదరాబాద్ లోని అరుణమ్మ నివాసం దగ్గర పండగ వాతావరణం నెలకొంది. సుమారు ఉదయం నుంచి మహబూబ్ నగర్ పరిధిలోని పలు గ్రామీణ ప్రాంతాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు ప్రజలు అరుణమ్మనను కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శాలువాలతో సత్కరించి తమ అభిమాన నేతకు అభినందనలు తెలిపారు.



పాలమూరు. నాయకులు, కార్యకర్తలు, సన్నిహితుల రాకతో హైదరాబాద్ లోని అరుణమ్మ నివాసం సందడిగా మారింది. అరుణమ్మ మాట్లాడుతూ, పాలమూరు పార్లమెంటులోని ఏడు నియోజకవర్గంలోని నాయకులకు, కార్యకర్తలకు, నన్ను ఆదరించి నాకు ఓటేసి నా ప్రజానీకానికి నా మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానని అన్నారు.



# గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు

## పెరుకే కిరాణం..అమ్మేది మాత్రం మద్యం..

- పల్లెల్లో బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు.
- నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు.

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
వైన్స్ షాపుల యాజమాన్యాలు సిండికేట్ గా ఏర్పాటయ్యి విచ్చలవిడిగా బెల్ట్ షాపుల దందా కొనసాగిస్తున్న పరిస్థితి టేకుమట్ల మండల కేంద్రంలో నెలకొన్నది.గతంలో ఉన్న వాటి కంటే రెట్టింపు సంఖ్యలో బెల్టుషాపుల ఏర్పాటుతో వైన్స్ షాపుల యజమానులు జేబులు నింపుకుంటున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. టేకుమట్ల మండల కేంద్రంలోని వైన్ షాపుల టెండర్ దారులు సిండికేట్ గా ఏర్పాటయ్యి బెల్టుషాపుల దందాను కొనసాగిస్తూ మద్యం ప్రియుల జేబులను గుల్ల చేస్తున్నారని,వైన్ షాపులు మండల కేంద్రంలో ప్రభుత్వ అనుమతి పొందినవి రెండు వైన్సులు ఉండగా, టేకుమట్ల మండల కేంద్రనికి దూరంగా ఉండే గ్రామాల్లోని మద్యం ప్రియులకు బెల్టుషాపులే గతవుతున్నాయనీ,దీనితో వారు బెల్టుషాపులను ఆశ్రయించడం వలన బ్రాండ్ ను బట్టి రూ.20 నుండి రూ.30,ఫుల్ బాటిల్ కు రూ.50 నుండి రూ.100 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.అధిక రేటుపై ప్రశ్నించిన ప్రజలపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని,ఇదిలా ఉండగా బెల్ట్ షాపులవారికి వైన్ షాప్ యాజమానులు క్వార్టర్ కు రూ.10, ఫుల్ బాటిల్ కు రూ.40 వరకు అధికంగా వసూలు చేస్తున్నారని,ధరలను ప్రశ్నించిన మద్యం ప్రియులపై ఆగ్రహం చూపిస్తూ ధరలు అదేవిధంగా అమ్ముతామని అంటున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు.

### పెరుకే కిరాణం...అమ్మేది మాత్రం మద్యం...

టేకుమట్ల మండలంలోని పలు గ్రామాలలో ఎక్కువ మంది పేరుకు కిరాణా దుకాణాలుగా నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారనీ,సొంత ఇళ్లల్లో పెద్ద పెద్ద ఫ్రిజ్జులు పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారని,బెల్ట్ శాపులవారికి వైన్ షాపుల యజమానులు ఆటోల ద్వారా మధ్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారని అన్నారు.వైన్ షాపు నిర్వాహకులు బెల్ట్ శాపులవారికీ గ్రామాలకు నిత్యం ఆటోల్లో పంపించి అమ్మిస్తున్నారని అంటున్నారు.మద్యం మత్తులో ఇండ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు, విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చులు పెడుతున్నాయని టేకుమట్ల మండలంలోనీ ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు పుట్ట గొడుగులవలె వెలుస్తున్నాయనీ దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీదిన పడేస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మహిళలు.గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో యువత పెడదారి పడుతు జీవితాలను మధ్యంతరంగా చాలిస్తున్నారని,ఈ విషయాన్ని సంబంధిత ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్టు వదిలేయడంపై ప్రజల్లో అధికారులపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రజలు.ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.

### బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ అధికారులు...!




ఎక్సైజ్ అధికారులు వైన్స్ షాపుల వైపు అసలు కన్నెత్తి చూడడం లేదనీ,నెల నెల వారికి మామూళ్లు వైన్స్ షాపుల నుండి అందుతున్నాయని,దీనితో వారు ఇటువైపే రావడం లేదని మండల ప్రజలు అంటున్నారు.ఎక్సైజ్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకొకపోవడం వలన వైన్స్ షాపు యజమానులు ఇష్టారీతిన బెల్టు షాపులకు మద్యాన్ని సరఫరా చేస్తున్నారని,స్వయంగా ఎక్సైజ్ అధికారులే ఈ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారని ప్రజలు అంటున్నారు.

### బెల్టు షాపులతో గ్రామాల్లో నేరాలు..!

గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వహణతో 18 సంవత్సరాలు నిండని యువకులు మద్యానికి బానిసై వారి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు.కూలి పనులు చేసుకునే వారు వారికి పనిచేస్తే వచ్చే డబ్బులను బెల్టు షాపుల్లో మద్యానికే వెచ్చించడంతో వారి కుటుంబంలో గొడవలు వస్తున్నాయంటున్నారు.బెల్టుషాపులతో దొంగతనాలు,నేరాలు పెరుగిపోతున్నాయంటున్నారు.ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు ఈ సిండికేట్ దందాకు చెక్ పెట్టి వైన్స్ షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**భద్రాచలం, నేటిధాత్రి :**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని సెయింట్ పాల్స్ లూథరన్ స్కూల్ నందు మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె రాజేష్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ %ూజు%- బేతం సింగ్, %ఇజు%- జీవన్ కుమార్, %ూణజు%- వేణు, %ూజు% లు - రాజారావు మరియు ఉమా రావు పండ్ల మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అబ్రహం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులకు పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

# నీట్ ఫలితాలలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ప్రభంజనం



**భద్రాచలం, నేటిధాత్రి :**
ఎన్ టి ఏ ప్రకటించిన నీట్ 20 24 ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన బి శర్వాణి పావని.538/720 మార్కులు సాధించి 8071వ ర్యాంకు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే చరిత్రను సృష్టించారు. అంతేకాకుండా మరో విద్యార్థిని బి మేఘన 495/720 మార్కులతో సత్తా చాటగా ఎన్ మేఘన 465/720 మార్కులు సాధించడంతో లిటిల్ ఫ్లవర్స్ కీర్తి ప్రతిష్టలు అంతకంతకు పెరిగాయి. వీరితోపాటు మణిదీప్ నూర్జహాన్ సమహార భాను శ్రీ నిశాంత్ తదితర విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి నీట్ లో హరతను పొందారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో లిటిల్ ఫ్లవర్స్ డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబులు మాట్లాడుతూ పరీక్ష ఏదైనా విజయం మాత్రం లిటిల్ ఫ్లవర్స్ కే సొంతమని అన్నారు. ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడంతోపాటు ఎంసెట్ ఫలితాలలో అద్భుతమైన విజయాలు సాధించినా లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు నీట్ లోనూ ప్రభంజనం సృష్టించారని కొనియాడారు. ఈ విజయానికి ప్రధానంగా ఉపాధ్యాయుల సమిష్టి కృషితో పాటు విద్యార్థుల తల్లితండ్రుల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు సాధించిన అసాధారణ ఫలితాలు కార్పొరేట్ విద్యా సంస్థలు కూడా సాధ్యం కాలేదని స్పష్టం చేశారు. ఈ ఫలితాలతో రెట్టింపు ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్ తో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వరరావు



**జైపూర్, నేటిధాత్రి :**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం టేకుమట్ల గ్రామపంచాయతీని పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రోజున మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వరరావు పర్యటించడం జరిగింది. మొబైల్ అప్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామ పంచాయితిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రజలందరూ బాధ్యతల భావించాలని,ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటిని వృధా చేయకూడదని తెలియజేశారు. అనంతరం గ్రామంలోని పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి, రోడ్లపై ప్లాస్టిక్ చెత్త లేకుండా శుభ్రం చేయించాలని, గ్రామంలో ఎక్కడా ప్లాస్టిక్ వ్యర్థాలు కనబడకుండా చూసుకోవాలని, ప్రతీ రోజు రహదారులు మరియు మురికి కాలువలను శుభ్రం చేయుట, గ్రామ పంచాయితీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ వంటి పారిశుధ్య కార్యక్రమాలు నిత్యం నిర్వహించాలని, గ్రామంలోని రోడ్లపై, ఖాళీ ప్రదేశాలలో ఎటువంటి వ్యర్థాలు లేకుండా శుభ్రం చేయించాలని, గ్రామంలో ఎక్కడా ప్లాస్టిక్ చెత్త కనబడకుండా చూసుకోవాలని, సేకరించిన డ్రై వేస్ట్ ను, ప్లాస్టిక్ వస్తువులను సేకరించి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని పంచాయితీ కార్యదర్శికి మరియు పారిశుధ్య కార్మికులకు సూచించడం జరిగింది. నర్సరిలో ప్రతీ బ్యాగు తడిచే విధంగా ప్రతీ రోజు ఉదయం సాయంత్రం నీళ్ళు పోయించాలని, ఖాళీ బ్యాగులు కనబడకుండా ప్రతీ బ్యాగులో స్టంప్స్ నాటుకోవాలని సూచించడం జరిగింది. పల్లె ప్రకృతి వనంను ప్రతిరోజు సందర్శించి మొక్కలను సంరక్షించాలని పంచాయితి కార్యదర్శికి సూచించారు. సెగ్రిగేషన్ షెడ్ ను సందర్శించి కంపోస్ట్ పిట్‌లో కంపోస్ట్ ఎరువును తయారి విదానమును పరిశీలించి తగు సూచనలు చేశారు. కంపోస్ట్ ఎరువు తయారు ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని, తయారు చేసిన కంపోస్ట్ ఎరువును నర్సరీ మరియు పల్లె ప్రకృతి వనం లోని మొక్కలకు వినియోగించాలని మరియు కంపోస్ట్ ఎరువును విక్రయించి అట్టి రూపాయలను గ్రామ పంచాయితీ సాధారణ నిధిలో జమచేయాలని పంచాయితీ కార్యదర్శికి తెలియజేశారు. స్మశాన వాటిక పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, స్మశాన వాటిక పరిసరాలలో ఉన్న మొక్కలను సంరక్షించాలని పంచాయితీ కార్యదర్శికి సూచించి తరువాత గ్రామ పంచాయితీ రికార్డులు తనిఖి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వరరావు,జైపూర్ మండలం పంచాయతీ అధికారి జి.అనిల్ కుమార్, టేకుమట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి ఆర్.శ్రావణి,మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొత్త గొల్ల శంకర్‌కు టీటీడీ బోర్డు మెంబెర్ ఇవ్వాలి



**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి పట్టణానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు కొత్త గొల్ల శంకర్ కు తిరుమల తిరుపతి దేవస్థానం టి టి డి బోర్డు మెంబర్ ఇవ్వాలని పలువురు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుని పలువురు కోరుతున్నారు కొత్త గొల్ల శంకర్ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు అభిమానిగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో ముందుండి పాల్గొని తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తింపు పొందిన నాయకుడు . ఆయనకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తించి కార్పొరేషన్ పదవి స్థాయిలో ఇవ్వాలని పలువురు కోరుతున్నారు . నాగర్ కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి లో ఏకార్యక్రమము నిర్వహించిన ముందుంటా రు . కొత్త గొల్ల శంకర్ కు తెలుగుదేశం పార్టీ సుమిచిత స్థానం కల్పించి న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

# మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**రామయంపేట (మెదక్) నేటిధాత్రి :**
05-06-2024,బుధవారం రోజున గ్రామం తోనిగండ్ల, మండలం రామాయంపేట ,జిల్లా మెదక్ ,నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడము జరిగినది. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు,చెవి,ముక్కు, గొంతు,వరిబీజము, బీజకుట్టు,గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 110 మందికి షుగర్, బీపీ, పరీక్షలు చేయడం జరిగినది,ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 42 మందిని రిఫర్ రాయడం జరిగింది.వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిభిర కార్యక్రమంలో గ్రామసెక్రటరీ మౌనిక, పిల్డ్ అసిస్టెంట్ సిద్దిరాములు, గ్రామ ప్రజలు మరియు డాక్టర్లు రాజేష్ ,శివకుమార్,ప్రశంషా, నీతిష ,మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, రాఖేష్ ,శేఖర్ బాబు , సురేఖ ,లు పాల్గొనడం జరిగింది.

# ఎంపీ మల్లు రవి విజయోత్సవ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే




**వనపర్తి, నేటిధాత్రి:**
నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని అత్యదిక మెజార్టీతో గెలిపించినందుకు ఓట్లు వేసిన ప్రజలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రాజీవ్ చౌక్‌లో జరిగిన విజ యోత్సవ సభలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో రామాలయం నిర్మించిన అక్కడ బిజెపి పార్టీని ఓ డ గోట్టారని అన్నారు. తెలంగాణ కర్ణాటక. సౌత్ ఇండియాలో కాంగ్రెస్ పార్టీకి దాదాపు 230 ఎంపీ సీట్లు ప్రజలు ఓట్ల వేసి పట్టం కట్టారని అన్నారు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేపట్టడమే ఇందుకు నిదర్శనమని అన్నారు . రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఢిల్లీలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుండి ఎన్నికైన ఎంపీ డాక్టర్ మల్లు రవి సహకారముతో అత్యధిక నిధులు తెచ్చుకొని వనపర్తి పట్టణం నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీమతి సోనియాగాంధీ విమర్శించిన టిఆర్ఎస్ జాతీయ పార్టీ కి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు.

# ఆ ఒక్కడు పార్టీకి బలోపేతం

- ఓడిన విడువని పట్టుదల
- పట్టణం ప్రచారంలో... పట్టువదలని విక్రమార్కుడు
- పేటలో బీజేపీకి కేరాఫ్ అడ్రస్ శంకర్ గౌడ్
- 55 శాతం బీజేపీ మెజార్టీ కార్యకర్తల నిరంతర ప్రచారమే కారణం

**రామాయంపేట (మెదక్), నేటిధాత్రి :**
విశాల సముద్రంలో ఆణిముత్యంలా ప్రతి పార్టీకి సమూహానికి, సైన్యానికి ప్రతినిధి మార్గదర్శి లేకుంటే నిష్ఫలమవుతుంది. .అట్లే ఒకే ఒక్కడితోనే అతని సఫలీకృతం సాహసం కృషి పట్టుదల నిరంతర పోరాటం వల్ల సమూహానికి కానీ, పార్టీ కానీ, పేరు ప్రఖ్యాతులు విజయం వరిస్తుంది. .అందరూ వీరులుగా లేకున్నా ఒకే ఒక వీరుడు తన శక్తిని బలాన్ని నైపుణ్యాన్ని తన వారికి పంచడంతో ఆశక్తితోనే గెలుపు సాధ్యమవుతుంది. రామాయంపేట మండలంలోని పట్టణంలోనూ బిజెపి జాడ అంతంతమాత్రమే. రామాయంపేట నియోజకవర్గంగా ఉన్నప్పటి నుంచి జనసంగు కానీ బిజెపి పుట్టిన తర్వాత కానీ స్వయం సేవకులు విశ్వహిందూ పరిషత్ ఉనికి, మాత్రమే ఉండి రాజకీయ పార్టీలోనే కొనసాగారు .టిడిపి బిజెపి అలయన్స్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోటీ చేసినప్పుడు మాత్రం రామాయంపేట నియోజకవర్గంలో వాసిరెడ్డి మిత్రపక్షం బిజెపి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం జరిగింది. కానీ మళ్ళీ తెలుగుదేశం కాంగ్రెస్ అభ్యర్థులు మాత్రమే ఎమ్మెల్యేలుగా ఎన్నుకోవడం జరిగింది. క్రింది స్థాయి నుంచి క్యాడర్ లేకపోవడం వారిని సమకూర్చుకొని పార్టీని బలోపేతం చేసిన ఆలోచన అప్పటి బిజెపి నాయకులు చేయకపోవడంతో అంతేగాక ఏదోక పార్టీకి సహకారంగా ఉంటూ బిజెపిని వదిలేసిన సంఘటనలు ఉన్నాయి. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనంతరం రామాయంపేట పట్టణంలో కూడా బిజెపి తన బలాన్ని పెంచుకోవడానికి ఇక్కడ యువతరం నడుము కట్టింది .అస్తవ్యస్తంగా ఉన్న బిజెపి నాయకత్వానికి తమ యువ నాయకత్వం ఏబీవీపీ లాంటి సంస్థలను కూడా అభివృద్ధి చేసి యువకుల ఓట్లను అభివృద్ధి చేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలో ఒకే ఒక్కడు అతడు బిజెపి కేరాఫ్ గా శంకర్ గౌడ్ .తనదైన పట్టుదల ఏకాగ్రతతో అందర్నీ ఏకతాటిగా నడిపించడానికి ఎంతో కృషి చేశాడు. కార్యక్రమాలను ఆందోళన కార్యక్రమాలను పార్టీ కార్యక్రమాలను నిర్వహించడంలో వెనుకంజ వేయలేదు. ప్రతి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమంలో ముందుండి అరెస్టు కావడానికి పోలీస్ స్టేషన్లో తన పేరు నమోదు చేసుకోవడానికి ఎన్నడు వెనకాడ లేదు. ముఖ్యంగా బిజెపి పార్టీ తరఫున రెవెన్యూ డివిజన్ పోరాటంలో శంకర్ గౌడ్ ప్రముఖ పాత్ర వహించారు. ఆందోళన కార్యక్రమాల్లో ముందుండి పోలీసుల ఎదిరించి అరెస్టు కావడం కేసులను పెట్టించుకోవడం అతనికి ఆనవాయితీ. ముఖ్యంగా బీజేపీ పార్టీ నినాదాలతో మోడీ పేరుతో మాత్రమే ఎన్నికల్లో ఉనికిని చాటుకోవడం జరుగుతుంది. కానీ శంకర్ గౌడ్ పట్టణంలోని కాకుండా మండలంలో అనేకమందికి పింఛన్ మరియు భూమి కేసులను పట్టణ సమస్యలు వాట్సాప్ లో మరియు సమస్యలు పూర్తయ్యే వరకు పోరాటం చేశాడు. మున్సిపల్ ఎన్నికల్లో ఇప్పటి మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్ వార్డులో గట్టి పోటీని ఇవ్వడమే కాకుండా అతని ఓడించే స్థితికి వచ్చాడు. కానీ పార్టీ నుండి కానీ పార్టీ సంఘం నాయకులు ఎవరు కూడా అతనికి అండగా ఉండకపోవడంతో ఓడిపోవడం జరిగింది .అది ఓటమి కాదని నిరంతర పోరాటానికి నాంది అనిపార్టీని పట్టణంలో పట్టణ అధ్యక్షులుగా ఉండి నడిపించడం ,ఈ పార్లమెంటు ఎన్నికల్లో మొట్టమొదట బిజెపి ప్రచార కార్యక్రమాలను ముందుండి నడిపించాడు .50 మంది కార్యకర్తలను నాయకులను మహిళ కార్యకర్తలను వెంటేసుకొని ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించడం వల్లనే రామాయంపేట పట్టణంలో బిజెపికి సగానికి పైగా మెజార్టీ తీసుకురావడం జరిగింది. కార్యకర్తలను నాయకులను జాగృతం చేస్తూ మెదక్ పార్లమెంటరీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపులో 5000 ఓట్లను అందించడంలో సఫలీకృతమయ్యాడు. అతనికి రామాయంపేట పట్టణమే కాకుండా మండలంలో కూడా ప్రభావం చూపింది .ఇలాంటి నాయకులకు పార్టీ కూడా సముచిత స్థానాన్ని అందించడం వల్ల ముందు మున్సిపల్ ఎన్నికల్లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇలాంటి ఫలితాలను అందించి పార్టీకి అండదండగా ఉంటాడని ప్రజలు బిజెపి కార్యకర్తలు అనుకుంటున్నారు.



నేటిధాత్రి

వరంగల్ హన్మకొండ

06-06-2024 గురువారం

# అంగన్వాడీల ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎంపీడీఓ

పరకాల, నేటిధాత్రి :

హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్క పేట గ్రామంలో అంగన్వాడీ సెంటర్లను ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. బుధవారం రోజున గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. అనంతరం పిల్లలతో కాసేపు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ లో ఉన్న ప్రకారం పిల్లలకు పోషక ఆహారాన్ని అందించాలని గుడ్లు,బాలామృతం అందించాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో గ్రామ కారోబార్ ఆనందరావు,అంగన్వాడీ టీచర్స్,ఆయాలు,తదితరులు పాల్గొన్నారు.

# పాఖాల అభయారణ్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

నర్సంపేట, నేటిధాత్రి :

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట డివిజన్ ఖానాపూర్ మండల పరిధిలోని గల పాఖాల అభయారణ్యంలో అటవీశాఖ, స్వచ్ఛంధ సంస్థల సమాఖ్యల ఆధ్వర్యంలో మొక్కలు నాటీ ప్లాస్టిక్ ఏరివేత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి కిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి కిరణ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు సమాజం లోని ప్రతీ ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. భూతాపంతోనే పర్యావరణానికి ముప్పు అని తెలియజేశారు. జీవరాశి మనుగడ పర్యావరణ పరిరక్షణతోనే సాధ్యం అని తెలిపారు. ప్రజలకు





పర్యావరణం పట్ల అవగాహన పెంచాలని ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 1972 లో జూన్,5వ తేదీని ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా ప్రకటించిందన్నారు., ఏఎస్ఆర్ సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, స్వచ్ఛంధ సంస్థల సంస్థల సమాఖ్య అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్,స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ మానవళి కోసం భూమిని పునరుద్దరణ చేయడం, ఏడారీకరణను నిరోధించడం, కరువును తట్టుకునే శక్తిని పెంపొందించడం అనే లక్ష్యాలతో పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకోవాలని ఐక్య రాజ్య సమితి నిర్ణయం తీసుకుందని తెలియజేశారు. అడవులు, జల వనరులు తగ్గిపోతున్నాయని, ప్రకృతి కాలుష్యాల బారిన పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టి, ప్రజలు మొక్కలు పెంచడం ఒక వ్యాపకంగా అలవర్చుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరమ్ విజిలెన్స్ మెంబెర్ నాగేల్లి సారంగం గౌడ్, ఫారెస్ట్ సిబ్బంది, విజ్డమ్ పాఠశాల ఎన్ సి సి విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎస్పి రూపొందించిన చిహ్నన్ని రాష్ట్ర చిహ్నంగా రూపొందించాలి

## నాగ మహారాజ్ ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు

పరకాల, నేటిధాత్రి :

మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన చిహ్నన్ని రాష్ట్ర చిహ్నంగా పరిగనించాలని ఎంఆర్ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు నాగ మహారాజ్ మాట్లాడుతూ ఈ చిహ్నం గొప్పతనం ఏమిటంటే ప్రపంచంలో ప్రసిద్ది గాంచిన ఉస్మానియా యూనివర్సిటీ, దాని నుండి డాక్టరేట్ తీసుకున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటం ఉండటం అణగారిన వర్గాల రాజ్యం కోసం,హక్కుల కోసం పోరాటం చేసిన పండగ సాయన్న,సర్దార్ సర్వాయ్ పాపన్న, సమ్మక్క సారక్క చిత్రలను కూడా ఈ



తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదిత చిత్రం లో ఉంచడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు బొచ్చు నాగమహారాజ్,ప్రశాంత్,కృష్ణ,బాలు,మహేందర్ లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆవిర్భావ వేడుకలు

నర్సంపేట, నేటిధాత్రి :

భారత జాతీయ మహిళా సమైక్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) 70 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సంపేట సిపిఐ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత పార్టీ జెండా ఆవిష్కరించారు. నర్సంపేట మండల అధ్యక్షురాలు చెట్టు మమత అధ్యక్షతన జరిగిన సమావేశంలో కవిత మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కల్పించాలని అలాగే మహిళలపై జరుగుతున్న




దాడులను నియంత్రించేందుకు చట్టాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

- పర్యావరణ పరిరక్షణకొరకై ప్రతి ఒక్కరి బాధ్యత
- తాతజీ పరకాల ఎక్సైజ్ సీఐ

శాయంపేట, నేటిధాత్రి:

శాయంపేట మండలంలోని కాట్రపల్లి గ్రామం ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి డెన్స్ ఫారెస్ట్ లో 200 మొక్కలు నాటారు అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకై ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి. పర్యావరణ పరిరక్షణకు ముఖ్యపాత్ర కేవలం రైతాంగమే వహించాలని అధిక దిగుబడుల సాదించడం కోసం విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడడం వల్ల వాతావరణ కల్యుషితమై సరైనటువంటి సమయంలో వర్షాలు లేక అనేక ఇబ్బందులకు గురవు తున్నటువంటి కర్షకులు, ప్రజలు పర్యావరణాన్ని పరీక్షించే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు ప్రజ్వల్ రైతు సంఘం పి యు మేనేజర్ గుడిమల్ల మానస చౌదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐక్యరాజ్య సమితి పర్యవరణ పరిరక్షణకు 1973 నుండి ప్రపంచ వ్యాప్తంగా చాలా కార్యక్రమాలు నేల నీరు పర్యావరణం



పరిరక్షణ చేయటం జరుగుతుంది. రైతు లందరూ వ్యవసాయ సాగులో వివిధ ఎరువులు, పురుగు మందులు నేలకు అందించడం వల్ల నేల సారం తగ్గి నిస్సాహిత స్థితిలో మారి సరైనటువంటి దిగుబడును సాధించలేక పంటల్లో పురుగుమందులు పిచికారిలా అనంతరం ఆ ఖాళీ డబ్బాలను నీటిలో కడగడం వల్ల నీటి కాలుష్యం ఏర్పడి ఈ ప్రభావం అంతటి కూడా పర్యావరణం మీద పడి ఆదిక ఉష్ణోగ్రత ఏర్పడి దీనికి ఉదాహరణగా వీస్తున్నటువంటి వడగాలులే దీని గల కారణమని ఉష్ణోగ్రత ఈ సంవత్సరం 45 డిగ్రీలు పెరిగాయని 55 డిగ్రీలు పెరిగిన అధైర్య పడవలసిన పడవలసిన అవసరం లేదు. పర్యావరణం పరి రక్షించే విధంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణం పరిరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలను ఇంటి చుట్టు పరిసరాలలో నాటుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వన సంరక్షణ సమితి ఫారెస్ట్ అధికారులు రతన్ లాల్, ప్రవీణ్ ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం సిబ్బంది, సునీల్, తిరుపతి, గౌస్, రవి చందర్ ,భానుమతి తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ విజయానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం

- అత్యధిక మెజార్టీతో గెలిపించిన మండల ప్రజలకు ధన్యవాదాలు.
- మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి.



నల్లబెల్లి, నేటిధాత్రి:

పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మరొక్కసారి పార్లమెంటుకు పంపిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అన్నారు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రాతినిధ్యం వహించిన ఎంపీ ఎలాంటి అభివృద్ధి చేయకపోవడం వల్ల నియోజకవర్గ ప్రజలు ఇబ్బంది చెందడం వల్ల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతుందని భావించి మండలంలోని ప్రజలు ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించడం సంతోషకరమని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండల అభివృద్ధి కొరకై అహర్నిశలు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు తీసుకొని కృషి చేస్తామని ఆయన అన్నారు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్ గౌడ్, నాయకులు చరణ్ సింగ్, రామ్మూర్తి, ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సారా బట్టీలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

## 700 లీటర్ల గుడుంబా ధ్వంసం



శాయంపేట, నేటిధాత్రి:

శాయంపేట మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామంలో గుడుంబా స్థావరాలు పై దాడులు నిర్వహించినట్లు పరకాల రూరల్ ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. 700 లీటర్లు నిలువ ఉంచిన పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి ముద్దాయిల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణచారి, ప్రశాంత్, వరుణ్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాల కొరత లేకుండా చూడాలి

## బీజేపీ జిల్లా నాయకుడు పోలేపల్లి బాలరాజ్

హసన్పర్తి, (నేటిధాత్రి) :

వర్షాకాలం ప్రారంభమై రైతులు విత్తనాల కోసం ఫర్టిలైజర్ షాపుల చుట్టూ సహకార సంఘాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న విత్తనాలు దొరికే పరిస్థితి లేకుండా పోయిందని బిజెపి జిల్లా నాయకుడు , ఏబీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పోలపల్లి బాలరాజ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఆరు నెలలు ముగిసిన ప్రజల ఇబ్బందులను, రైతుల ఇబ్బందులను పట్టించుకునే పరిస్థితి లేదని ప్రభుత్వం పై మండిపడ్డారు. తొలకరి జల్లులు కురుస్తున్న వేళ రైతుల ఏ షాప్ కి వెళ్లిన పచ్చిరొట్ట విత్తనాలు, పత్తి విత్తనాలు దొరకడం లేదు అని అన్నారు. రైతులకు కావలసిన విత్తనాలను అందించకుండా నాసిరకం విత్తనాలు మాత్రం అందిస్తూ ఇవి మాత్రమే ఉన్నాయని తీసుకుంటే తీసుకోండి లేదంటే లేదు అని వ్యాపారాలు చెప్తున్నా రని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



చేశారు. రైతులకు లభించాల్సిన అన్ని రకాల సబ్సిడీలను అందించాలని కోరారు.

# జీవితం పై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య

జమ్మికుంట (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:

జమ్మికుంట మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన పొల్సాని కార్తీక్ (24) అనే యువకుడు జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు హైదరాబాదులో టెక్ మహేంద్ర కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఉండేవాడు. ఆదివారం రోజు కార్తీక్ తండ్రి పొల్సాని సంపత్ రావు తిరుపతి పోదామని రమ్మంటే లీవు దొరకదు నేను రాను మీరు పోయి రండి అని చెప్పాడు అని, తిరుపతిలో ఉన్నప్పుడు 50 వేల రూపాయలు కావాలని అడిగినాడు.. వచ్చినంక ఇస్తా అని అన్నాను. ఇంటికి వచ్చాక బుధవారం ఉదయం 5:30 లకు కార్తీక్ రాత్రి పురుగుల మందు తాగి ఇంటి ముందు మంచం మీద చనిపోయి



పడి ఉన్నాడు. ఫోన్ చెక్ చేయగా తనకు అప్పులు బాగా ఉన్నాయని తెలిసింది. అప్పు తీర్చలేనని జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగి చనిపోయినాడు అని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ రవి తెలిపారు.

# ఆర్టీసీ బస్సుల్లో ముస్లిం యువకులు వాటర్ బాటిల్స్ పంపిణీ



ప్రయాణికులకు వాటర్ బాటిల్స్ ఇస్తున్న యువకులు

వరంగల్, నేటిధాత్రి :

హన్మకొండ నుండి వరంగల్ ఇతర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు ముస్లిం యువకులు వాటర్ బాటిల్స్ లను అందించారు. గురువారం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఇద్దరు ముస్లిం యువకులు తమ ద్విచక్ర వాహనంపై మినరల్ వాటర్ బాటిల్స్ బాక్సులను బద్రపరుచుకొని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసే ప్రయాణికులకు చల్లని మినరల్ వాటర్ బాటిల్ లను అందిస్తూ వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆ ముస్లిం యువకులు ఏ ఉద్దశ్యంతో ఇచ్చారో తెలువదు కానీ వాటర్ బాటిల్స్ తీసుకున్న ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

# పర్యావరణ దినోత్సవంగా మొక్కలు నాటిన చిన్నారులు

ఖమ్మం, నేటిధాత్రి:

సమస్త జీవావలి తమ మనుగడతో పాటు జీవవైవిధ్యాన్ని పెంపొందించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాకుండ వాటిని సంరక్షణ భాధ్యత కూడా తీసుకున్నప్పుడే పర్యావరణ రక్షించబడుతుందని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు, కార్యదర్శి కొండమీద వెంకట్ తెలిపారు. ఈరోజు బుధవారం స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నందు వాకర్స్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్లో కరాటే శిక్షణ పొందుతున్న చిన్నారులతో కలిసి నడక సాదకుల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రతి ఏటా జూన్ 5న పౌర సమాజం విధిగా జరుపుకుంటున్నారని అందరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడ్తారని తెలియజేశారు. హోపర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి అవసరమైన ప్రపంచ అవగాహనను పెంచడానికి ఈ రోజున ప్రభుత్వాలు కూడా కొన్ని చర్యలు చేపట్టడం



జరుగుతుందన్నారు. 1972 జూన్ 5 వ తేది నుంచి 16 వ తేది వరకు మానవ పర్యావరణంపై ఐక్యరాజ్యసమితి సమావేశం అయిందని. ఈ సందర్భంగా 1972 లోహాయునైటెడ్ నేసన్స్హాజనరల్ అసెంబ్లీ ద్వారా ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఏర్పాటు చేయబడిందని. 1973 లో మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారని. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జూన్ 5 తేదిన అనేక నగరాలలో విభిన్న రీతులలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని వైభవంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఎంతమంది ఉంటే అన్ని మొక్కలు నాటాలని అదేవిధంగా కుటుంబంలో జరిగే ప్రత్యేక కార్యక్రమాలలో కూడా మొక్కలు విధిగా నాటాలని కోరారు. ఈ రోజు జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు, తోటపల్లి.కాశ్వీ, వెంకట్, సుదర్శన్ గ్రానైట్ భాస్కర్, మార్కెట్ రవి, హరిబాబు, శేఖర్, రమేష్, భాస్కర్ రెడ్డి,కృష్ణయ్య, కరాటే మాస్టర్స్ బాబు, పాషా, షేక్ .షాకీరా, డి. ఝాన్సీ, కె.అశ్వీత, యు.రామకృష్ణ,కె.హర్ష, డి.సంగీతా, వి.రుషీకా, పి.సత్యకావలి,యం.వాహిని వాసిని,యం.నిహారిక,యస్.డి.అలీషా, యస్.డి.అలీనా, యస్.డి. అలీఫా, వి.అర్పిత, వి. అక్షిత, ఆర్.ప్రసన్న, ఆర్. వరుణ్, పి.యుగేందర్ తదితరులు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- చెట్లను పెంచడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలి
- భావితరాలకు కాలుష్యరాహిత సమాజాన్ని అందించాలి
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన, సైకిల్ ర్యాలీ
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల, (నేటిధాత్రి):

సిరిసిల్ల పట్టణంలోని రగుడు చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు సాగిన సైకిల్ ర్యాలీలో పాల్గొని మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ , పోలీస్ అధికారులు, సిబ్బంది, యువకులు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ..పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని చెట్లను పెంచడం ద్వారా భావితరాలకు కాలుష్యరాహిత సమాజాన్ని అందిగలమని అన్నారు. స్వచ్ఛమైన అహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయడం గురించి మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఎక్కడైతే పచ్చదనం ఉంటుందో అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని, ఫలితంగా అక్కడ ఉండే వారి యొక్క ఆలోచన విధానం కూడా మారుతుందని అన్నారు. ప్రకృతి మనకు ఎంత ముఖ్యమైనదని, ప్రకృతి తరువాతనే జీవకోటి భూమి పైకి వచ్చిందన్న విషయం చరిత్ర చెప్పిన సత్యం అని అన్నారు. భూ మండలంపై పెరుగుతున్న



కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణ వాయువు అయిన ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయం లో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని , భూమి మీద పశుపక్షాదుల నివాసం చెట్లే నని, మానవ జీవన విధానంలో చెట్ల పాత్ర ఎంతో ముడిపడి ఉందని అన్నారు. మొక్కలు మానవ జీవ కోటికి ప్రాణధారము అనీ భూ భాగములో జీవ కోటికి అత్యంత అవసరము అయిన వాటిలో మొక్కలు ప్రధానమైనవి అనీ ప్రతి ఒక్కరూ తమ వంతు భాధ్యతగా నాటిన మొక్కలను ఖచ్చితంగా రక్షించాలని తెలియజేసారు. సైక్లింగ్, వ్యాయమం చేయడం వల్ల ఆరోగ్యవంతమైన శరీరాన్ని పొందవచ్చునని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక గంట సేపు సైక్లింగ్, వ్యాయమం చేయాలని ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రాచారి, సి.ఐ లు రఘుపతి, శ్రీనివాస్ గౌడ్,వీరప్రతాప్,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు , సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం



నేటిధాత్రి, యాదాద్రి భువనగిరి:

మండల కేంద్రంలో ప్రపంచ పర్యావరణ సందర్భంగా దివిస్ పరిశ్రమ నందు కార్మికులు ఉద్యోగులందరూ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతిజ్ఞ చేశారు. భూ పునరుద్ధరణ ఎడారి కరణ మరియు కరువు ను తట్టుకోవడం కొరకు అవగాహనపై ర్యాలీని మొబైల్ ఎగ్జిబిషన్ను కంపెనీ ఆవరణలో నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ పై మరింత సమాచారాన్ని ఉద్యోగులందరికీ తెలియపరచడం కోసం పర్యావరణ అవగాహన సెంటర్ నందు దృశ్యబి శ్రావణ ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో దివిస్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎస్ రామకృష్ణ ,పీ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ జీ. బాల కిషోర్ పీ. సుధాకర్, ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డీ. వీ. రాఘవేంద్రరావు మరియు పరిశ్రమ ఉద్యోగులు మరి యు సిబ్బంది పాల్గొన్నారు.

### గాలి బీభత్సంతో నష్టపపోయిన కుటుంబానికి

## కాంగ్రెస్ నాయకులు చేయూత



**చందుర్తి, నేటిధాత్రి:**
గాలి బీభత్సం కారణంగా నిరాశ్రయులైన కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు చేయూత అందించారు. చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన కీర్తి సంధ్య వేంకటేష్ కాయ కష్టం చేసి అప్పులు చేసి ఇల్లు నిర్మాణం చేసుకోగా ఈదురు గాలుల కారణంగా గాలి బీభత్సానికి ఇంటిపై రేకులు పూర్తిగా తొలగిపోయింది. దీంతో నీడ లేకుండా పోయింది ఈ విషయం తెలుసుకున్న వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు ఫోంచెట్టి వెంకటేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబానికి నిత్యావసర వస్తువులు ఇవ్వడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే తో మాట్లాడి వారికి తగిన న్యాయం చేస్తాం అని ఓదార్చడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లారపు రాజయ్య, ఈర్ల రవి, సంటి ప్రసాద్ ఈసారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని ప్రేమిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం



**జైపూర్, నేటిధాత్రి' :**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రానికి సమీప అడవి ప్రాంతంలో గల స్థానిక మల్లన్న స్వామి దేవాలయం చుట్టుపక్కల రిజర్వు ఫారెస్ట్ పరిసర ప్రాంతాల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో బుధవారం రోజున ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించడం జరిగింది. "ప్రకృతిని ప్రేమిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం" అనే నినాదాన్నీ స్ఫూర్తిగా తీసుకొని చెట్ల పెంపకాన్ని, సంరక్షణను ఒక బాధ్యతగా స్వీకరించాలని,అడవులను, వన్యప్రాణులను, అరుదైన పక్షి జాతులను కాపాడాలని ప్రజలను పర్యావరణ దినోత్సవ సందర్భంగా కోరడం జరుగుతుందని అటవీ శాఖ సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రేంజ్ అటవీ శాఖ సిబ్బంది మరియు జైపూర్ ఎంపీ ఓ అనిల్ కుమార్, జైపూర్ పంచాయతీ సెక్రెటరీ ఉదయ్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకం ఒకటే పరిష్కారం

### టిజిఎఫ్ డిసి డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి

**జైపూర్, నేటిధాత్రి:**
కాలుష్యం రోజురోజుకు పెరిగి పోతు పర్యావరణానికి నష్టం వాటిల్లుతున్నా నేపథ్యంలో చెట్ల పెంపకం ద్వారానే ఆ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించవచ్చని తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ (టి.జి.ఎఫ్.డి.సి) కాగజ్ నగర్ డివిజనల్ మేనేజర్ శ్రావణి అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ(టి.జి. ఎఫ్.డి.సి) మంచిర్యాల రేంజ్ పరిధిలోని కుందారం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్యాధికారిణి డాక్టర్ శ్రావ్యతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల సౌకర్యార్థం పండ్లు, నీడనిచ్చే మొక్కలు నాటమన్నారు. ప్రతీ ఒక్కరూ విధిగా తమ ఇంటి ఆవరణలో మొక్కలు పెంచాల



న్నారు.పర్యావరణ సమతుల్యత లోపిం చడం వల్లనే నేటి రోజుల్లో ప్రకృతి లో తీవ్రమైన మార్పులు సంభవిస్తున్నాయని అన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడడం ప్రతీ ఒక్కరి నైతిక బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమం లో కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారిణి డాక్టర్ శ్రావ్య తో పాటు మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ లు గోగు సురేష్ కుమార్,ఇ. లక్ష్మణ్,డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ లు డి.రాకేష్, జె.నరేష్, జూనియర్ అసిస్టెంట్ రవికుమార్,బీట్ ఆఫీసర్ సి.హెచ్.రవీందర్, ఫీల్డ్ సూపర్ వైజర్ లు వి.శ్రీనివాస్,వై. రాజేష్, జె. తిరుపతి, వాచర్‌లు శంకర్, లచ్చన్న, రాకేష్,ఇతర వైద్య అధికారులు,సిబ్బంది జయమణి, జయమ్మ,గంగయ్య, అఖిల్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి గ్రీన్ చాంపియన్-2024 విజేతగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల

లక్షెట్టిపేట్ (మంచిర్యాల) నేటిధాత్రి:
తెలంగాణ ప్రభుత్వ కాలుష్య నియంత్రణ మండలి (తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ )వారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో కళాశాలల విభాగంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేట" గ్రీన్ ఛాంపియన్ అవార్డ్ 2024 -ప్రథమ బహుమతిని" గెలుచుకుంది. ఈ అవార్డును" ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024"సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి , పర్యావరణ అటవీ శాస్త్ర సాంకేతిక రంగాల ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీమతి వాణి ప్రసాద్ ఐఏఎస్ మెంబర్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్ చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝూ స్వీకరించారు. కళాశాలలో చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిరంతరం కొనసాగుతున్న మొక్కల పెంపకం, నీటి వనరుల పొదుపు ,విద్యుత్ పొదుపు, ప్లాస్టిక్ రహిత కళాశాల ప్రాంగణము ,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి కళాశాల నందు మరియు లక్షెట్టిపేట మున్సిపాలిటీ నందు నిర్వహిస్తున్న అవగా




హన సదస్సులు మరియు లక్షట్ పేట నందు నిర్వహించిన" క్లీన్ గోదావరి - సేవ్ గోదావరి "కార్యక్రమానికి లభించిన గుర్తింపు ఇది అని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుండి ప్రముఖ సీనియర్ సామాజికవేత్త శ్రీ ప్రసన్న కుమార్ పర్యవేక్షించి, ప్రశంసించి ఈ కార్యక్రమాలను ఇలాగే కొనసాగించాల్సిందిగా సూచించారు. ఇదేవిధంగా మరిన్ని కార్యక్రమాలు కళాశాలలో నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కళాశాలకు ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సునకు అనుమతి వచ్చినందుకు కళాశాల విద్యాశాఖ మాజీ కమిషనర్ శ్రీమతి వాణి ప్రసాద్ ప్రత్యేక అభినందనలు తెలియజేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. కళాశాల అధ్యాపక ,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేశం లోనే అత్యంతలో బలమైన పార్టీగా కాంగ్రెస్

### జాడి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**గంగారం, నేటిధాత్రి :**
మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సర్పంచ్‌లు ఎంపీటీసీలు జడ్పీటీసీల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అలాగె తెలంగాణ రాష్ట్రంలో బలమైన పార్టీగా కాంగ్రెస్ పార్టీ ఎదుగుతుందని మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పని చేసిన గ్రామ కమిటీ నాయకులకు మండల కమిటీ నాయకులకు ముఖ్యం గా కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తల కు కృతజ్ఞతలు అని కాంగ్రెస్ పార్టీ బలాన్ని ఓట్ల ద్వారా ప్రజలు నిరూపించారని. అన్ని వర్గాలు చూపు కాంగ్రెస్ వైపు ఉందని అన్నారు రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వ చేపడుతున్న ఆరు గ్యారెంటీల తోనే ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు విజయం సాధించారని సోనియా గాంధీ నాయకత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొనే దిశగా ముందుకెళ్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసుకున్న అదృష్టం లభించిందని ఆయన వివరించారు ప్రభుత్వం ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు అవుతాయని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ రాజ్ మంత్రి వర్యులు సీతక్క నాయకత్వంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులు గా పని చేసారని ముందు ఇంకా మరింత ఉత్సాహం తో పని చేయాలనీ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## గ్రూప్ వన్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
ఈ నెల 9వ తేదీన గ్రూప్ వన్ ప్రిలిమనరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లతో



నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న నిర్వహించే గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షకు జిల్లాలో 15 పరీక్ష కేంద్రాలకు గాను 4699 మంది అభ్యర్థులు హాజరవుతారని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి చంద్రయ్య, అగ్రహారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, చీఫ్ సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండల కేంద్రం శివారు వెంకట్రావు పల్లి (సి) గ్రామానికి చెందిన ముడతనపల్లి లక్ష్మి ఇటీవల విద్యుత్ షాకు కు గురై మృతి చెందారు. మృతురాలి కుమారుడు ముడతనపల్లి సదానందం యొక్క టెన్త్ 1997 -1998 బ్యాచ్ మిత్రులు శ్రీధర్, హరికృష్ణ ఆధ్వర్యంలో మృతురాలి దశదినకర్మ సందర్భంగా బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ. 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా క్లాస్మేట్ మిత్రులు మాట్లాడుతూ తమ క్లాస్మేట్ మిత్రులలో ఎవరికి ఏ ఆపద వచ్చినా కూడా తమ వంతు సహాయంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపా



రు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందించిన మిత్ర బృందాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు నేపాలి వేణుసింగ్ బుర్ర సాంబశివుడు మారపల్లి మల్లేష్ ఎల్ రమేష్ రాజనర్సు యుగంధర్ మడికొండ శ్రీనివాస్ ఇజ్జిగిరి రాజు సదానందం రాజమౌళి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా భూపాలపల్లి పట్టణం, కృష్ణకాలనిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక వసతులు కల్పనలో భాగంగా మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, నీటి కొరత సరఫరాకు బోర్లు, పైపులైన్స్ ఏర్పాటు ఇతరత్రా సదుపాయాల కల్పనకు అంచనా నివేదికలు అందజేయాలని సంబంధిత ప్రిన్సిపాల్ లను కలెక్టర్ ఆదేశించారు. కళాశాలల్లో మౌలిక వసతులను జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలల్లో చదివే బాలురు, బాలికల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 5 జూనియర్ కళాశాలలు ఉండగా అన్ని కళాశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మతులు లాగే జూనియర్ కళాశాల్లో త్వరలోనే పనులను చేపడుతామని అందుకు ప్రతి పాదనలు అందచేయాలని తెలిపారు. జూన్ 10 నుండి 12 వరకు కళాశాలలు పునఃప్రారంభం కానున్నందున విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని అన్నారు. జిల్లాలోని కాటారం, మహాదేవ్ పూర్, తాడిచర్ల, భూపాలపల్లి, చిట్యాల మండలాల్లో ఉన్న జూనియర్ కళాశాలల్లో చదువుకునే వారి సంఖ్య పెరిగేలా చొరవ చూపాలని అన్నారు. ఒకవేళ ఈ ఐదు కళాశాలల్లోని డే స్కాలర్స్ ఉండి చదవడానికి ఆసక్తి లేని వారికోసం ఆయా కాలేజీ పరిసల ప్రాంతాల్లోని ఏదైనా నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి హాస్టల్స్ ఏర్పాటు చేయు విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అధికారి దేవరాజం, 5 ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాద్యత:ఎంపీడీఓ సరోజ

**లక్షెట్టిపేట్ (మంచిర్యాల), నేటిధాత్రి:**
పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడుటకు కృషి చేయాలని లక్షెట్టిపేట ఎంపీడీఓ సరోజ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మండలం లోని జెండా వెంకటాపూర్,హనుమంతుపల్లి, లక్ష్మీపూర్, వెంకటరావుపేట్‌లలో జాతీయ ఉపాధిహామీ పథకం ద్వార చేపట్టిన అమృత్ సరోవర్ చెరువుల పూడికతీత పనుల వద్ద రైతులు, ఉపాధికూలీలుతో ఏర్పాటు సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఒక్కొక్క నీటి బొట్టును ఒడిసి పట్టి చెరువుల్లో,కుంటల్లోకి మళ్లించాలని



అన్నారు.భూతాపాన్ని తగ్గించి వర్షం కురువలంటే విరివిగా మొక్కలు నాటాలని వాటి సంరక్షణ కూడ చేపట్టాలన్నారు.అనంతరం రైతులు, ఉపాధి కూలీలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రమంలో ఏపీఓ వెంకటరమణ,ఈసీ స్వామి, సాంకేతిక సహాయకులు బూసిరాజు రాజన్న,షేర్ల శైలజ,కంచి కైవల్య,పంచాయతీ కార్యదర్శులు పూదరి నరేందర్,వంశీకృష్ణ, శ్రవణ్,ఫీల్డ్ అసిస్టెంట్స్ ముంజమ్ మురళి,శ్రీధర్, వెంకటేష్, సతీష్ పాల్గొన్నారు.

## సహజ వనరులను కొందరు కొల్లగొడుతున్నారు

### తెలంగాణ సహజ వనరుల పరిరక్షణ సమితి అధ్యక్షులు బొద్దు దేవయ్య

**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
సహజ వనరులను కొంతమంది బడాబాబులు తమస్వార్థ ప్రయోజనాల కోసం కొల్లగొడుతున్నారని తెలంగాణ సహజ వనరుల పరిరక్షణ సమితి అధ్యక్షులు బొద్దు దేవయ్య అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వస్త్ర వ్యాపార సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బొద్దు దేవయ్య మాట్లాడుతూ కొంతమంది తమ ఆర్థిక ప్రయోజనాల కోసం సహజ వనరులను కొల్లగొడుతున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని అన్నారు. సహజ వనరులను కొల్లగొడుతున్న వారిని అరికట్టడం కోసం ప్రజలు సంఘటితం కావాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందనగిరి గోపాల్, వాసం మల్లేశం, ముస్తాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి



సురేందర్రావు, మాజీ సర్పంచ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్ర మల్లేశం, మంగలి చంద్రమౌళి, కడారి రాములు, నరేష్ నాయక్, గుండా థామస్, ప్రభాకర్, అజ్జు, వేణు తదితరులున్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**గణపురం, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని డిఆర్డిఓ నరేష్, అదనపు డిఆర్డిఓ వసుమతి తెలిపారు ప్రపంచ పర్యావరణ దినోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం గణపురం మండలంలోని మైలారం గ్రామపంచాయతీ అమృత్ సరోవర్ లో డిఆర్డీఓ భూపాలపల్లి లో అదనపు డిఆర్డీఓ వసుమతి మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి పరిరక్షణను కాపాడేందుకు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని సూచించారు సేద్యంలో రసాయన ఎరువులు పురుగు మందులు వాడకం అలాగే ప్రజల రవాణా అవసరాలు పెరగడంతో వాహనాలు వినియోగం చెట్లు తగ్గిపోవడం వాతావరణ కాలుష్యం వల్ల వాతావరణ సమతు



ల్యత దెబ్బతిని వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయని పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైందని అందువల్ల విరివిగా మొక్కలు నాటాలని తెలిపా ఈ కార్యక్రమంలో మొక్కల ప్రాముఖ్యతను వివరిస్తూ పర్యావరణ అనుకూల జీవితం యొక్క ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో ఈసి, పంచాయతీ కార్యదర్శి, టీఏ ఎఫ్ఏ మరియు వేజ్ సీకర్లు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లెల ఆదిత్య రెడ్డి

**వనపర్తి, నేటిధాత్రి :**
పెద్దమందడి మండలం చిన్న మందడి గ్రామంలో మాజీ సర్పంచ్ సూర్యచంద్ర రెడ్డి తల్లి దశదిన కార్యక్రమంలో రాష్ట్రప్లానింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ డా. చిన్నారెడ్డి కుమారుడు ఏఐసీసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆదిత్య రెడ్డ్ వేంట సత్య రెడ్డి,వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ బి కృష్ణ, పరశురాం, వెంకటేశ్వర్ రెడ్డి, కురుమన్న, కుమార్ తదితరులు ఉన్నారు.



## లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మోదీ నియంతృత్వ పోకడకు సంకేతం

### సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మోదీ నియంతృత్వా పోకడ కు సంకేతం అని ప్రజాస్వామ్యం రాజ్యాంగం ప్రజలు సాధించిన విజయమని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో భారత కూటమి పనితీరు దేశంలో కూటమి విజయానికి మార్గం సుగమం చేసిందని ఇది బీజేపీకి తగిన సమాధానమని నరేంద్ర మోదీ అమిత్ షా నేతృత్వంలోని పాలనకు తిరస్కరణ అని ఆయన అన్నారు. ప్రజల జీవనోపాధి సంక్షోభం, బిజెపి అవలంబిస్తున్న విభజన విధానాలు కూడా బిజెపి కి మెజార్టీ తగ్గించడంలో దోహదపడ్డాయన్నారు. బీహార్ లో సీపీఐ(ఎంఎల్) పోటీ చేసిన మూడు నియోజకవర్గాల్లో రెండింట్లో విజయం సాధించింది. కరకట్‌లో కామ్రేడ్ రాజారామ్ సింగ్ అర్రాలో కామ్రేడ్ సుదామ ప్రసాద్ విజయం సాధించారు. డాక్టర్ సందీప్ సౌరవ్ నలంద %బా% నియోజకవర్గంలో రన్నర్ప్‌గా నిలిచారు. బాగోదర్ సిట్టింగ్ ఎమ్మెల్యే కామ్రేడ్ వినోద్ సింగ్ అభ్యర్థిగా ఉన్న



కోదర్మా (జార?ండ్)లో సిపిఐ ఎం ఎల్ కూడా భారత కూటమిలో భాగంగా పోటీ చేసింది. కామ్రేడ్ మనోజ్ మంజిల్‌పై రాజకీయ ప్రేరేపిత కేసులో దోషిగా తేలిన కారణంగా బీహార్‌లోని అజియోన్ ఎమ్మెల్యేగా అనర్హత వేటు పడిన తర్వాత, అజియోన్‌కు ఉప ఎన్నికలు జరిగాయి, అందులో సిపిఐ ఎం ఎల్ చెందిన కామ్రేడ్ శివప్రకాష్ రంజన్ గెలిచారు. సిపిఐ ఎం ఎల్ కూడా ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ, ఒడిశాలోని కోరాపుట్ పశ్చిమ బెంగాల్‌లోని బర్ధమాన్ పుర్బా నుండి స్వతంత్రంగా పోటీ చేసింది. దేశ ప్రజల ఆదేశాన్ని సిపిఐ ఎం ఎల్ స్వాగతిస్తోంది. ప్రజాస్వామ్యం రాజ్యాంగం కోసం మా పోరాటం కొనసాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఆకునూరు జగన్ కసర వేణి కుమార్ పాల్గొన్నారు.

### 9న జరిగే గ్రూపు 1 ప్రిలిమినరి పరిక్షను

## పకడ్బందీగా నిర్వహించాలి



**వనపర్తి, నేటిధాత్రి :**
జూన్ 9న జరిగే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ పరీక్షల పరిశీలక లను ఆదేశించారు. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ పై బుధవారం ఉదయం ఐ.డి. ఒ.సి లోని సమావేశ మందిరంలో పరిక్ష చీఫ్ సూపరింటెండెంట్, పరిశీలకుల కు ఇచ్చిన ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు నిబంధనల్లో సూచించిన ప్రతి పదాన్ని క్షుణ్ణంగా చదవాలని సూచించారు. ఏ ఒక్క చిన్న తప్పు జరగడానికి వీలు లేకుండా జాగ్రత్తగా నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు ఈసారి బయోమెట్రిక్ హాజరు తీసుకుంటున్నందున ఉదయం 9.30 నుండి అభ్యర్థులకు బయోమెట్రిక్ సజావుగా నిర్వహించాలని సూచించారు. సి.సి కెమెరాలు సరైన చోట పెట్టించడం, అవసరమైన మేరకు సిబ్బందిని నియమించుకోవడం, బెంచీలు, తాగు నీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. రీజినల్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ చీఫ్ సుపరిండెన్ట్ లకు ప్రొజెక్టర్ ద్వారా పరీక్షల నిర్వహణ, నియమ నిబంధనల పై అవగాహన కల్పించారు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రీజినల్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, చీఫ్ సూపరింటెండెంట్‌లు, అబ్జర్వర్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బలమైన పార్టీగా కాంగ్రెస్

- రాబోయే రోజుల్లో అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం.
- ఎస్సీ సెల్ జనగామ జిల్లా చైర్మన్ కదారి నాగేశ్వరరావు.



**రఘునాథపల్లి (జనగామ), నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రంలో బలమైన పార్టీగా కాంగ్రెస్ పార్టీ ఎదుగుతుందని ఎన్నికల్లో పార్టీ బలాన్ని ఓట్ల ద్వారా ప్రజలు నిరూపించారని. అన్ని వర్గాలు చూపు కాంగ్రెస్ వైపు ఉందని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ మాజీ ఎంపిటిసి కదారి నాగేశ్వరరావు అన్నారు బుధవారం ఆయన రఘునాథపల్లి లో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వ చేపడుతున్న ఆరు గ్యారెంటీతోనే ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు విజయం సాధించాలని సోనియా గాంధీ నాయకత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొనే దిశగా ముందుకెళ్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసుకున్న అదృష్టం లభించిందని ఆయన వివరించారు ప్రభుత్వం ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు అవుతాయని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేస్తారని ఆయన భీమా వ్యక్తం చేశారు. గ్రామ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.




# పిల్లల కంటి ఆసుపత్రిలో భారీ అగ్నిప్రమాదం

**ఢిల్లీ, నేటిధాత్రి:**
దేశరాజధాని ఢిల్లీ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పిల్లల కంటి ఆసుపత్రిలో బుధవారం ఉదయం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. లజ్‌పత్ నగర్ లోని ఐ 7 చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఈ ఘటన జరిగింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. సుమారు 12 ఫైరింజన్ల సాయంతో మంటలను అదుపుచేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.



# ఘర్‌వాల్ పర్వతాల్లో చిక్కుకున్న 19 మంది ట్రెక్కర్లు, నలుగురు మృతి



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
ఉత్తరాఖండ్ పర్వత శ్రేణుల్లో బెంగుళూరుకు చెందిన నలుగురు ట్రెక్కర్లు మృతి చెందారు. మరో 19 మంది ఆ కొండల్లోనే చిక్కుకున్నారు. ఘర్‌వాల్ పర్వత శ్రేణుల్లో ఉన్న సహస్ర తాల్ మయాలీ మార్గంలో పర్వతారోహకులు ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ట్రెక్కర్లు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. చిక్కుకున్న వారిని రెస్క్యూ చేసేందుకు కర్నాటక సర్కారు ఉత్తరాఖండ్‌కు ఆఫీసర్‌ను పంపింది. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ దళాలు ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. ఇప్పటికే ఆరుగుర్ని రక్షించారు. మంచు, వర్షం ఎక్కువగా కురుస్తున్న కారణంగా.. విజిబులిటీ క్షీణించిందని, అందుకే హెలికాప్టర్లతో జరుగుతున్న రెస్క్యూ ఆపరేషన్ నిదానంగా సాగుతున్నట్లు తెలిపారు. ప్రైవేటు మౌంటెనేరింగ్ ఏజెన్సీ ద్వారా ట్రెక్కర్లు ఉత్తరాఖండ్ వెళ్లినట్లు తెలుస్తోంది.

# లింక్డిన్ వేదికగా వలపు వల
## వృద్ధుడికి రూ. 6 కోట్లకు టోకరా



దేశవ్యాప్తంగా ఇటీవల ఆన్‌లైన్ వేదికగా నేరాలు విచ్చలవిడిగా పెరుగుతున్నాయి. లింక్డిన్‌లో అమెరికన్ వ్యక్తిని (75) సంపన్న మహిళగా పరిచయం చేసుకుని ట్రేడింగ్ పేరుతో రూ. 6 కోట్లకు ముంచిన మహిళ ఉదంతం వెలుగుచూసింది. వాల్‌స్ట్రీట్ కథనం ప్రకారం 75 ఏండ్ల ఓ అమెరికన్‌కు చైనాకు చెందిన యువ సంపన్న మహిళగా చెప్పుకునే మహిళ నుంచి లింక్డిన్ మెసేజ్ వచ్చింది. స్కామర్ తాను శాన్‌ఫ్రాన్సిస్కోలో నివసించే గోల్డ్ ఫీచర్స్ ట్రేడర్ వయోలైన్ చెన్‌గా బాధితుడికి పరిచయం చేసుకుంది. విలాసవంతమైన లైఫ్‌స్టైల్‌తో కూడిన ఫొటోలను షేర్ చేసింది. క్రమంగా వారి పరిచయం వాట్సాప్‌లో రోజూ చాట్ చేసుకునే వరకూ చేరింది. బాధితుడి నమ్మకం చూరగొనేందుకు స్కామర్ అతడితో సన్నిహిత సంబంధం నెరిపేందుకు మొగ్గుచూపింది. క్రమంగా అతడి అలవాట్లు, దాతృత్వ కార్యకలాపాల గురించి ఆరా తీసింది. నిందితురాలిని పూర్తిగా నమ్మిన బాధితుడు అన్ని వివరాలూ ఆమెతో పంచుకున్నారు. ఆపై వయోలైన్ తామిద్దరూ కలిసి తమ అంకుల్‌కు చెందిన ట్రేడింగ్ ప్లాట్‌ఫాం ఎఫ్ఎక్స్6లో ఇన్వెస్ట్ చేద్దామని ప్రతిపాదించింది. ఇక బాధితుడితో కంపెనీ యాప్ ఫ్యూఎక్స్‌లో తొలుత 1500 డాలర్లు డిపాజిట్ చేయించింది. ఈ ప్లాట్‌ఫాంపై లాభాలతో ఆమెతో కలిసి రొమాంటిక్ రిలేషన్ కొనసాగించవచ్చనే ఆశతో బాధితుడు తన మ్యూచ్‌వల్ ఫండ్స్, షేర్లను తెగనమ్మి మూడులక్షల డాలర్లు పైగా ఫ్యూయక్స్ అకౌంట్‌లో డిపాజిట్ చేశాడు. దీంతో ఆ యాప్‌లో వీరిద్దరి జాయింట్ అకౌంట్‌లో పెట్టుబడులు 1.5 మిలియన్ డాలర్లకు పెరిగాయని చూపింది. ఆ ఫండ్స్‌ను విత్‌డ్రా చేసేందుకు బాధితుడు ప్రయత్నించగా యాప్ నిర్వాహకులు అతడి రిక్వెస్ట్‌ను బ్లాక్ చేసి నిధులు విడుదల చేయాలంటే అదనపు ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక మిగిలిన పెట్టుబడులు, బ్యాంక్ రుణం, హోం-ఈక్విటీ లోన్ నుంచి భారీ మొత్తం సేకరించి యాప్ నిర్వాహకులు కోరిన మొత్తం చెల్లించాడు. ఆపై మహిళ సహా యాప్ నిర్వాహకులు పత్తా లేకుండా పోవడంతో మోసపోయానని గుర్తించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ స్కామ్‌లో బాధితుడు ఏకంగా రూ. 6 కోట్లు నష్టపోయారు.

# అరుణాచల్‌ప్రదేశ్‌లో అరుదైన చీమ జాతి..!



డేస్క్, నేటిధాత్రి: చీమలు సాధారణంగా నలుపు లేదా ఎరుపు రంగుల్లో ఉంటాయి. కానీ అరుణాచల్‌ప్రదేశ్‌లో అరుదైన నీలి చీమలు ఉన్నాయి. పరిశోధకులు సియాంగ్ లోయలో ఈ అరుదైన నీలి చీమలను కనుగొన్నారు. బెంగుళూరుకు చెందిన అశోకా జీవావరణ, పర్యావరణ పరిశోధనా సంస్థ (అట్రీ), ఫెరిస్ క్రియేషన్స్‌లకు చెందిన సంయుక్త పరిశోధనా బృందం ఈ అరుదైన చీమల జాతిని కనిపెట్టింది. అపూర్వమైన జీవవైవిధ్యానికి నెలవైన సియాంగ్ లోయలో స్థానిక తెగలను అణచివేయడానికి 1912-1922లో బ్రిటిష్ వలస ప్రభుత్వం దండయాత్ర చేపట్టింది. ఆ దండు వెంట వెళ్లిన పరిశోధకులు సియాంగ్ లోయలోని ప్రతి మొక్క, బల్లి, కప్ప, చేప, పక్షి, పురుగు, క్షీరదం వివరాలను భారతీయ మ్యూజియం రికార్డుల కోసం నమోదు చేశారు. వందేళ్ల తరవాత ఇప్పుడు బెంగుళూరు పరిశోధకుల బృందం మళ్లీ సియాంగ్ లోయకు వెళ్లి సర్వే చేసింది. అక్కడి మారుమూల యింకు గ్రామంలో ఒక చెట్టు తొర్రలో రెండు నీలి చీమలను గుర్తించింది. వాటికి 'పారాపారాట్రెకినా నీల' అని నామకరణం చేసింది. ఈ భూమ్మీద ఉన్న మొత్తం 16,724 చీమజాతుల్లో ఈ నీలి రంగు చీమలు అత్యంత అరుదైనవని తెలిపింది.

# కుక్కల దాడిలో ఆరేండ్ల బాలుడు మృతి

**హైదరాబాద్, నేటిధాత్రి:**
మియాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని మక్తాలో దారుణం జరిగింది. ఓ ఆరేండ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి చంపాయి. ఇవాళ ఉదయం మక్తాలోని నిర్మానుష్య ప్రాంతంలో బాలుడి మృతదేహం లభ్యమైంది. బాలుడి తల్లిదండ్రులు స్థానికంగా భిక్షాటన చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. నిన్న రాత్రి ఆడుకుంటూ బయటకు వెళ్లిన బాలుడు కనిపించకుండా పోయాడు. దీంతో అప్రమత్తమైన తల్లిదండ్రులు బాలుడి అదృశ్యంపై మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికంగా ఉండే డంపింగ్ యార్డు వద్ద కుక్కలు అధికంగా ఉన్నాయి. దాంతో అక్కడికి వెళ్లి చూడగా, బాలుడి మృతదేహం కనిపించింది. బాలుడి శరీరమంతా గాయాలు ఉన్నాయి. మృతుడు తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.



# గుజరాత్‌లోని కచ్ తీరంలో రూ. 130 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

అహ్మదాబాద్: గుజరాత్‌లోని కచ్ తీరంలో భారీ స్థాయిలో డ్రగ్స్‌ను గుర్తించారు. ఒక చోట దాచిన కొకైన్ ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ డ్రగ్స్ విలువ రూ.130 కోట్లు ఉంటుందని తెలిపారు. బుధవారం తెల్లవారుజామున కచ్ జిల్లా గాంధీధామ్ పట్టణం సమీపంలోని క్రీక్ ప్రాంతంలో 13 కొకైన్ ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడకుండా ఉండేందుకు సముద్ర తీరంలో ఈ డ్రగ్స్‌ను స్మగ్లర్లు దాచి ఉంటారని అనుమానిస్తున్నారు. కాగా, ఇంత భారీ స్థాయిలో డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడం ఎనిమిది నెలల్లో రెండోసారి అని జిల్లా ఎస్పీ తెలిపారు. యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్), స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ సంయుక్త బృందం కలిసి వెళ్తుండగా కిలో బరువున్న 13 కొకైన్ ప్యాకెట్లను గుర్తించినట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు గత ఏడాది సెప్టెంబరులో 80 కొకైన్ ప్యాకెట్లను కచ్-ఈస్ట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇదే ప్రాంతంలో గుర్తించిన కిలో బరువున్న 80 కొకైన్ ప్యాకెట్ల విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ. 800 కోట్లుగా పోలీసులు నాడు పేర్కొన్నారు.



# ఢిల్లీ టొరంటో విమానానికి బాంబు బెదిరింపులు

విమానంలో బాంబు ఉందంటూ కొందరు ఆకతాయిలు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలే కాలంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. దీని వల్ల సిబ్బందితోపాటు, ప్రయాణికులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. తాజాగా ఢిల్లీ నుంచి టొరంటో వెళ్లే విమానానికి బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. ఎయిర్ కెనడా కు చెందిన విమానం మంగళవారం రాత్రి దేశ రాజధాని ఢిల్లీ నుంచి టొరంటో కు బయల్దేరేందుకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో విమానంలో బాంబు అమర్చినట్లు ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ కార్యాలయానికి రాత్రి 10:50 గంటల సమయంలో ఈమెయిల్ వచ్చింది. దీంతో అధికారులు వెంటనే అప్రమత్తమై తనిఖీలు చేయగా.. బెదిరింపు బూటకమని తేలింది. బాంబు బెదిరింపు అనంతరం ప్రోటోకాల్‌ను అనుసరించి విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువూ, పేలుడు పదార్థాలూ కనిపించలేదని చెప్పారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.




# రైలు ముందు దూకి..
## రైల్వే ఉద్యోగి కుటుంబం ఆత్మహత్య



భోపాల్: నేటిధాత్రి: రైల్వే ఉద్యోగి కుటుంబం రైలు ముందు దూకి ఆత్మహత్యకు పాల్పడింది. రైల్వే ఉద్యోగి, అతడి భార్య, ఇద్దరు కుమార్తెల మృతదే హాలను రైలు పట్టాల వద్ద పోలీసులు గుర్తించారు. ఈ సం ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూ ర్ జిల్లాలో ఈ సం ఘటన జరిగింది. సిహోడా గ్రామానికి చెందిన నరేంద్ర చాదర్ రైల్వే ట్రాక్‌మెన్‌గా పని చేస్తున్నా డు. బుధవారం ఉదయం అతడితోపాటు భార్య, ఇద్దరు కుమార్తెల మృతదేహాలను రైలు పట్టాలపై పోలీసులు గుర్తించారు. నరేంద్ర బైక్ రైలు పట్టాల సమీపంలో పార్క్ చేసి ఉండటాన్ని గమనించారు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబం రైలు ముందు దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నా రు. నరేంద్ర, అతడి భార్య రీనా, మూడు, ఆరేళ్ల వయస్సున్న ఇద్దరు కుమార్తెల మృతదేహాలను గుర్తించారు. సూసైడ్‌తో పాటు అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, కుమార్తె రీనా మంగళవారం తనకు ఫోన్ చేసిందని ఆమె తండ్రి శంకర్ లాల్ తెలిపాడు. అత్తతో గొడవ జరిగినట్లు కుమార్తె చెప్పిందన్నాడు. కుటుంబంలో జరిగే సాధారణ వివాదంగా తాను భావించినట్లు తెలిపాడు. అయితే పిల్లలతో కలిసి అల్లుడు, కుమార్తె ఇలాంటి దారుణ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసి షాక్ అయ్యానని మీడియాతో అన్నాడు.

# సినిధాత్రి



## 'మనమే' ప్రీ రిలీజ్ ఈవెంట్ కు కొత్త వేదిక ఫిక్స్'

టాలీవుడ్ యువ కథానాయకుడు శర్వానంద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మనమే ఈ సినిమాకు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తుండగా.. కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రం జూన్ 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో ప్రమోషన్స్ షురూ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే టీజర్‌తో పాటు ట్రైలర్‌లు విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ కి రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మొదటగా పిఠాపురంలో జరపనున్నారనే టాక్ వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలు నిజం కాదని చెబుతూ మేకర్స్ కొత్త వేదికను అనౌన్స్ చేశారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్ %-% పార్క్ హయత్ హోటల్లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈరోజు సాయంత్రం 6 గంటల నుంచి ఈ వేడుక మొదలు కానుంది. పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కిస్తోన్న ఈ చిత్రంలో విక్రమ్ ఆదిత్య, సీరత్ కపూర్, ఆయేషా ఖాన్, వెన్నెల కిషోర్, రాహుల్ రవీంద్రన్, రాహుల్ రామకృష్ణ, శివ కందుకూరి, సుదర్శన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తుండగా.. హేషామ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నాడు.



## విజయ్ సేతుపతి మైల్‌స్టోన్ ప్రాజెక్ట్ మహారాజ క్రేజీ ఓటీటీ డీల్

తమిళం, హిందీ, కన్నడ, మలయాళం, తెలుగు భాల్లో ఓ వైపు హీరోగా.. మరోవైపు నెగెటివ్ షేడ్స్ ఉన్న రోల్స్‌లో నటిస్తూ బిజీగా ఉన్నాడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి ఈ స్టార్ హీరో బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. విజయ్ సేతుపతి నటిస్తోన్న సినిమాల్లో ఒకటి మక్కళ్ సెల్వన్ 50 మహారాజ టైటిల్‌తో వస్తోన్న ఈ చిత్రానికి ఫేం నితిలన్ సామినాథన్ దర్శకత్వం వహిస్తున్నాడు. జూన్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో ఎన్‌వీఆర్ సినిమా విడుదల చేస్తుండగా.. తెలుగు రిలీజ్ డేట్‌పై క్లారిటీ రావాల్సి ఉంది. కాగా ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ అప్‌డేట్ కూడా బయటకు వచ్చింది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ డిజిటల్‌స్ట్రీమింగ్ రైట్స్‌ను దక్కించుకుంది. ఈ చిత్రంలో విజయ్‌సేతుపతి కేకే నగర్‌లో సెలూనే షాప్ నిర్వహించే వ్యక్తిగా కనిపించబోతున్నట్టు ట్రైలర్ ద్వారా క్లారిటీ ఇచ్చాడు డైరెక్టర్. ఇంట్లో ఉన్న లక్ష్మిని దొంగిలించారంటూ పోలీసులకు ఫిర్యాదు చేస్తూ.. ఎఫ్ఐఆర్ ఫైల్ చేద్దామని వచ్చానని పోలీసులతో అంటాడు విజయ్ సేతుపతి. లక్ష్మి అంటే నగలా, డబ్బా, డాక్యుమెంట్స్ అంటే అవేవి కాదంటున్నాడు. నీ కూతురు కాదు.. భార్య కాదు.. అక్కాచెల్లెలు కాదంటున్నారు. ఇంతకీ లక్ష్మి అంటే ఎవరయ్యా అంటూ సస్పెన్స్‌లో పెడుతూ సాగుతున్న డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ప్యాషన్ స్టూడియోస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ దర్శకనిర్మాత అనురాగ్ కశ్యప్, మమతా మోహన్ దాస్, నట్టీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అంది స్తున్నారు.



## ప్రభాస్ 'కల్కి' ట్రైలర్ డేట్ ఫిక్స్



పాన్ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'కల్కి 2898 %రూణ%'. వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్విన్ దత్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. ఈ సినిమాకు మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. దీపికా పదుకొనే, దిశా పటానీ కథానాయికలుగా నటిస్తుండగా.. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూన్ 27న ప్రేక్షకుల ముందుకు సినిమా రానుంది. ఈ సినిమా విడుదలకు ఇంకా 22 రోజులే ఉండడంతో వరుస ప్రమోషన్స్ పాల్గొంటుంది కల్కి టీమ్. అయితే ఈ సినిమా ట్రైలర్ కోసం ప్రభాస్ అభిమానులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ట్రైలర్‌కు సంబంధించిన అప్‌డేట్‌ను ఇచ్చారు మేకర్స్. ఈ మూవీ ట్రైలర్‌ను జూన్ 10న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. దీనితో పాటు గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేయనున్నట్లు సమాచారం.



## తొలి భారతీయ నటిగా బాలయ్య బ్యూటీ చంద్రికా రవి అరుదైన ఫీట్..

నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి తో తెలుగు ప్రేక్షకుల్లో సూపర్ క్రేజ్ సంపాదించుకుంది ఆస్ట్రేలియన్ సుందరి చంద్రికారవి ఈ చిత్రంలో మా బావ మనోభావాలు దెబ్బతిన్నాయి.. అంటూ సాగే పాటలో మెరిసి బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. తాజాగా ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్‌గా మారింది. తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకునేందుకు చంద్రికా రవి పడ్డ కష్టాన్ని, చాలా మందికి స్ఫూర్తినిచ్చే ఆమె కథ గురించి తెలుసుకున్న వ్యవస్థాపకుడు సమ్మీ చంద్ చంద్రికారవికి అరుదైన అవకాశం కల్పించారు. అమెరికన్ టాక్ షో ది చంద్రికా రవి షో హోస్ట్‌గా వ్యవహరించనుంది చంద్రికా రవి. ఈ షోకు చంద్రికా రవి సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తుండటం విశేషం. తన జీవిత అనుభవాలను ప్రేక్షకులందరితో షేర్ చేసుకునేందుకు ఈ షోను చేస్తుండటం ఎక్సైటింగ్‌గా ఉందని చెప్పింది ఈ అమ్మడు . యూఎస్‌లో అతిపెద్ద నెట్‌వర్క్‌ల్లో ఒకటైన %అనముతీ ౼ుంఅశీ%లో ఈ షో ప్రసారం కానుంది. టాక్ షో రూపకల్పన నుంచి ప్రమోషన్స్ వరకు ప్రతీది చంద్రికా రవి చూసుకుంటోంది. షోకు సంబంధించి ఎక్కువ వరకు ప్రమోషన్స్ నేను ఎడిట్ చేసి.. నిర్మించినవేనని గర్వంగా చెబుతున్నట్టు పేర్కొంది చంద్రికా రవి. కొన్నేళ్లుగా నా టాక్ షోపై వర్క్ చేస్తున్నా. ఈ షోకు జీవం పోయాల ఇప్పటివరకు వేచి చూశాను. ఈ షో కొంచెం ఒత్తిడితో కూడుకున్నప్పటికీ బహుమతిలాంటి అనుభవం. నా ఇన్నేళ్ల ప్రదర్శనలతో పోలిస్తే.. కెమెరా ముందు టాక్ షో నాకో కొత్త అనుభవం. ప్రజలు ఇక నిజమైన చంద్రికా రవిని చూస్తారు. నేను మొదటి వ్యక్తిని కావచ్చు.. కానీ నేను చివరిదాన్ని మాత్రం కాను.. అంటూ టాక్ షో గురించి నవ్వుతూ చెప్పుకొచ్చింది చంద్రికారవి. చంద్రికా రవి సినీ కెరీర్‌కు ముందు రేడియో, టెలివిజన్‌లో అనేక లైవ్ షోలను నిర్వహించింది. ఈ భామకు పబ్లిక్ స్పీకింగ్‌పై ఆసక్తి ఎక్కువ. యూఎస్‌లో రేడియో షోను హోస్ట్ చేసిన మొదటి భారతీయ మహిళగా అరుదైన రికార్డు చంద్రికా రవి ఖాతాలో చేరడం విశేషం. భారతీయ కాలమానం ప్రకారం ప్రతీ గురువారం ఉదయం 7:30 గంటలకు ప్రసారం కానుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు చేరువ చేసేందుకు ప్రతీ శుక్రవారం ఫుల్ ఎపిసోడ్స్ యూట్యూబ్‌లో విడుదల చేయనున్నారు.



## పవన్ కల్యాణ్ విక్టరీ

## హరిహరవీరమల్లు నయా పోస్టర్ వైరల్

ఏపీ ఎన్నికల ఫలితాల్లో సినీ నటుడు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి 70,354 ఓట్ల భారీ మెజారిటీతో విజయ దుంధుభి మోగించారని తెలిసిందే. రికార్డు మెజారిటీతో గెలుపొంది అభిమానులకు తన గెలుపును బహుమతిగా అందించారు. పవన్ కల్యాణ్ ఇక అసెంబ్లీలోకి అడుగుపెట్టబోతుండటంతో ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు, ఫాలోవర్లు సంబురాలు చేసుకుంటున్నారు. కాగా పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. హరిహరవీరమల్లు నుంచి కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. ధర్మం దే విజయం అంటూ సినిమాలో వచ్చే డైలాగ్‌ను గుర్తు చేస్తూ పవన్ కల్యాణ్ విక్టరీని సెలబ్రేట్ చేసుకుంటున్నారు మేకర్స్. విక్టరీ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న పవన్ కల్యాణ్, అభిమానుల కోసం విడుదల చేసిన నయా పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. క్రిష్ హరిహరవీరమల్లు ప్రాజెక్ట్ నుంచి వాకౌట్ చేయగా.. జ్యోతికృష్ణ డైరెక్ట్ చేయబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ యాక్టర్లు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన హరిహరవీరమల్లు పోస్టర్లు, గ్లింప్స్ వీడియోలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతూ సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఏ దయాకర్ రావు నిర్మిస్తున్నారు.






# ఇంగ్లండ్ ఆశలపై నీళ్లు

♦రాణించిన స్కాట్లాండ్ ఓపెనర్లు

♦వర్షం కారణంగా ఫలితం తేలని మ్యాచ్

బార్బడోస్: డిఫెండింగ్ చాంపియన్ హోదాలో టీ20 వరల్డ్ కప్ బరిలో నిలిచి బోణీ కొట్టాలనుకున్న ఇంగ్లండ్ ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. పలుమార్లు వర్షం అంతరాయం కలిగించడంతో 10 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో స్కాట్లాండ్ దంచికొట్టింది. ఓపెనర్లు జార్జ్ మున్సె (31 బంతుల్లో 41 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సర్లు), మైఖెల్ జోన్స్ (30 బంతుల్లో 45 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) వేగంగా ఆడటంతో ఆ జట్టు 10 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 90 పరుగులు చేసింది. మార్క్ వుడ్, ఆర్చర్, మోయిన్ అలీ, క్రిస్ జోర్డాన్, అదిల్ రషీద్ వంటి అనుభవజ్ఞులైన బౌలర్లు ఉన్న ఇంగ్లండ్.. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయింది. టాస్ తర్వాత వర్షం కురవడంతో మ్యాచ్ సుమారు గంట సేపు ఆలస్యంగా ఆరంభమైంది. ఆ తర్వాత ఆట మొదలైనా 6.2 ఓవర్ల వద్ద వరుణుడు మరోసారి అంతరాయం కలిగించాడు. దాదాపు రెండు గంటల తర్వాత ఆట ప్రారంభమైనా అంపైర్లు మ్యాచ్‌ను 10 ఓవర్లకు కుదించారు. ఇంగ్లండ్ లక్ష్యం 10 ఓవర్లలో 109 గా నిర్ణయించగా వర్షం మరోసారి కురువడంతో అంపైర్లు ఆటను రద్దు చేశారు. దీంతో ఇరు జట్లకు చెరొక పాయింట్ దక్కింది.






# 'ప్లీజ్.. మీరే కోచ్‌గా ఉండండి'

టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా తొలి మ్యాచ్‌కు వేళైంది. మెగా టోర్నీలో రోహిత్ శర్మ బృందం ఐర్లాండ్ తో బుధవారం రాత్రి 8 గంటలకు తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు మీడియా సమావేశంలో కెప్టెన్ రోహిత్ హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్ గురించి ఆసక్తికర విషయం వెల్లడించాడు. ద్రవిడ్ ఒక రోల్ మోడల్ అని, ఆయనను మరికొన్ని రోజులు కోచ్‌గా కొనసాగాలని కోరానని, అతడిని ఒప్పించేందకు ప్రయత్నించానని హిట్‌మ్యాన్ తెలిపాడు. అమెరికా, వెస్టిండీస్‌లు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న పొట్టి ప్రపంచకప్‌తో ద్రవిడ్ కోచ్ పదవి ముగుస్తుంది. ఇప్పటికే భారత క్రికెట్ బోర్డు కొత్త కోచ్ కోసం దరఖాస్తులు ఆహ్వానించిన విషయం తెలిసిందే. పైగా ప్రధాన కోచ్‌గా గౌతం గంభీర్ నియామకం దాదాపు పూర్తి అయిందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రోహిత్.. ద్రవిడ్‌కు మద్దతుగా నిలవడం గమనార్హం. కానీ, ద్రవిడ్ మరోసారి తన కాంట్రాక్ట్‌ను పొడింగిచుకునే ఉద్దేశంలో లేదని తెలుస్తోంది. మరోవైపు జూన్ 26 లోపు కొత్త కోచ్ పేరు వెల్లడించేందుకు బీసీసీఐ సిద్ధంగా ఉంది.



## రవి శాస్త్రి వారసుడిగా

మిస్టర్ డిపెండబుల్.. ది వాల్.. ఈ పేర్లు చెవినపడగానే ఎవరికైనా రాహుల్ ద్రవిడ్ గుర్తుకొస్తాడు. తన జిడ్డు, సొగసరి ఆటతో టీమిండియా చిరస్మరణీయ విజయాల్లో భాగమైన అతడు.. రవి శాస్త్రి(%=ఖజఱ వారసుడిగా టీమిండియా హెడ్‌కోచ్ అయ్యాడు. సౌమ్యుడు, శాంత స్వభావి అయిన ద్రవిడ్ తన మార్క్ నిర్ణయాలతో అనతికాలంలోనే జట్టుపై తన ముద్ర వేశాడు. రొటేషన్ పద్ధతిని తీసుకొచ్చి.. కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్.. వంటి వాళ్లకు అవకాశాలు కల్పించాడు. ద్రవిడ్ శిక్షణలో భారత జట్టు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ చేరింది. ఆ ఆర్వాత ఆసియా కప్‌లో చాంపియన్‌గా నిలిచింది. ఇక సొంత గడ్డపై జరిగిన వన్డే వరల్డ్ కప్ 2024)లో 10 విజయాలతో ప్రత్యర్థులను రోహిత్ సేన వణికిచింది. అయితే.. కీలకమైన టైటిల్ పోరులో తడబడి మరోసారి ఆస్ట్రేలియాకు ఐసీసీ ట్రోఎని సమర్పించుకుంది. దాంతో, తన ఆధ్వర్యంలో భారత్‌కు ఐసీసీ ట్రోఫీ అందించాలని ద్రవిడ్ పట్టుదలతో ఉన్నాడు. అంతేకాదు కోచ్‌గా అతడికి ఇదే చివరి టోర్నీ. సో.. వరల్డ్ కప్ ట్రోఫీని ద్రవిడ్‌తో పాటు సీనియర్లు రోహిత్, విరాట్ కోహ్లీలకు కానుకగా ఇవ్వాలని భారత బృందం భావిస్తోంది.

# అఫ్గాన్ అలవోకగా

▶▶ఉగాండా ఘోర పరాజయం

▶▶రాణించిన గుర్బాజ్, జద్రాన్, ఫరూఖీ




అఫ్గానిస్థాన్ తరఫున టీ20 లలో ఒక బౌలర్ ఐదు వికెట్లు తీయడం ఇది రెండోసారి. గతంలో ఈ రికార్డు రషీద్ ఖాన్ (5/3) పేరిట ఉంది. పొట్టి ప్రపంచకప్‌లో అయితే అఫ్గాన్‌కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. 2021 టీ20 వరల్డ్ కప్‌లో ముజీబ్ స్కాట్లాండ్‌పై (5/20) ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు.

టీ20 ప్రపంచకప్‌లో ఇది నాలుగో అత్యల్ప స్కోరు. నెదర్లాండ్స్ (39, 44), వెస్టిండీస్ (55) ముందున్నాయి. గయానా: ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న అఫ్గానిస్థాన్ టీ20 ప్రపంచకప్‌ను ఘనంగా ఆరంభించింది. గ్రూప్-సీలో ఉన్న అఫ్గాన్.. గయానాలోని ప్రావిడెన్స్ స్టేడియం వేదికగా ఉగాండాతో జరిగిన మ్యాచ్‌లో 125 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. తొలిసారి ఐసీసీ టోర్నీ ఆడుతున్న ఉగాండా కనీసం పోటీని కూడా ఇవ్వలేదు. టాస్ గెలిచి ప్రత్యర్థికి బ్యాటింగ్ అప్పగించిన ఉగాండా అందుకు తగ్గ మూల్యమే చెల్లించుకుంది. అంతగా అనుభవం లేని ఉగాండా బౌలర్లపై అఫ్గాన్ ఓపెనర్లు గుర్బాజ్ (45 బంతుల్లో 76, 4 ఫోర్లు, 4 సిక్సర్లు), ఇబ్రహీం జద్రాన్ (46 బంతుల్లో 70, 9 ఫోర్లు, 1 సిక్స్) భారీ షాట్లతో విరుచుకుపడి తొలి వికెట్‌కు 14.3 ఓవర్లలోనే ఏకంగా 154 పరుగులు జోడించారు. ఈ ఇద్దరి దూకుడుతో అఫ్గాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 183 పరుగులు సాధించింది.

అనంతరం ఛేదనకు దిగిన ఉగాండా తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు కోల్పోయి ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. అఫ్గాన్ పేసర్ ఫజల్‌హక్ ఫరూఖీ (5/9) ఐదు వికెట్లతో విజృంభించడంతో ఆ జట్టు విలవిల్లాడింది. ఫరూఖీకి తోడు నవీనుల్ హక్ (2/4), రషీద్ ఖాన్ (2/12) రాణించడంతో ఉగాండా 16 ఓవర్లలో 58 పరుగులకే ఆలౌట్ అయింది. ఆ జట్టులో రాబిన్సన్ ఒబుయా (14) టాప్ స్కోరర్. రియాజత్ (11) మినహా మిగిలిన బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. నలుగురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు.



# నేపాల్‌పై ఆరు వికెట్ల తేడాతో నెదర్లాండ్స్ విక్టరీ

టెక్సాస్: టీ20 వరల్డ్‌కప్ మ్యాచ్‌లో ఇవాళ నేపాల్‌పై ఆరు వికెట్ల తేడాతో నెదర్లాండ్స్ నెగ్గింది. మరో 8 బంతులు ఉండగానే ఆ జట్టు విజయాన్ని నమోదు చేసింది. గ్రాండ్ ప్రియరీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నేపాల్ జట్టు 19.2 ఓవర్లలో 106 రన్స్ చేసింది. నేపాల్ జట్టు రెగ్యులర్‌గా వికెట్లను కోల్పోయింది. ఆ జట్టులో కెప్టెన్ రోహిత్ పౌడెల్ ఒక్కడే అత్యధికంగా 35 రన్స్ చేశాడు. ఆ తర్వాత స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ జట్టు 18.4 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి టార్గెట్‌ను అందుకున్నది. డచ్ బ్యాటర్ మ్యాక్స్ ఓదౌడ్ 48 బంతుల్లో 54 పరుగులు చేశాడు.వరల్డ్‌కప్‌లో ఇవాళ రాత్రి న్యూయార్క్‌లో జరగనున్న మ్యాచ్‌లో ఐర్లాండ్‌తో భారత్ తలపడనున్నది. ఆస్ట్రేలియాతో ఒమన్, పాపువా న్యూ గినియాతో ఉగండ తలపడనున్నాయి.




# మరో రెండడుగులే

సెమీస్ చేరిన స్వియాటెక్, కోకో గాఫ్.. పురుషుల సింగిల్స్‌లో సిన్నర్ పారిస్ ఫ్రెంచ్ ఓపెన్‌లో పోలండ్ బ్యూటీ ఇగా స్వియాటెక్ జోరు కొనసాగుతోంది. ఈ టోర్నీలో హ్యాట్రిక్ టైటిల్‌పై కన్నేసిన ఆమె లక్ష్యానికి మరో రెండడుగుల దూరంలో నిలిచింది. మంగళవారం ఫిలిప్పి చాట్రియర్ వేదికగా జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో ఒకటో సీడ్ స్వియాటెక్.. 6-0, 6-2తో మర్కెట వొంద్రుసోవా (చెక్)ను వరుస సెట్లలో ఓడించి సెమీస్‌కు దూసుకెళ్లింది. పూర్తి ఏకపక్షంగా సాగిన ఈ పోరును గంటా 2 నిమిషాల్లోనే ముగించిన డిఫెండింగ్ చాంపియన్.. సెమీస్‌లో అమెరికా అమ్మాయి కోకో గాఫ్‌తో తలపడనుంది. మరో క్వార్టర్స్‌లో గాఫ్.. 4-6, 6-2, 6-3తో 8వ సీడ్ ఒన్స్ జబేర్ (ట్యూనిషియా)ను ఓడించింది. పురుషుల సింగిల్స్‌లో ఇటలీ కుర్రాడు జన్నిక్ సిన్నర్.. 6-2, 6-4, 7-6 (7/3)తో దిమిత్రోవ్ (బల్గేరియా)ను చిత్తు చేసి సెమీస్ లోకి ప్రవేశించాడు.



